Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 61 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 28-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

# దంచికొట్టనున్న ఎండలు..

- వారంలోనే 40 డిగ్రీలకు చేరనున్న పగటి ఉష్ణోగ్రతలు
- ఈ వేసవిలో సాధారణం కన్నా 5 డిగ్రీలు పెరిగే ప్రమాదం
- 5రోజుల పాటు దంచికొట్టనున్న ఎండలు

**హైదరాబాద్: తెలంగాణలో ఇప్పటికే ఎండలు మండుతున్నాయి. చాలా ప్రాంతాల్లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదుకాగా ఇప్పుడు వాతావరణ శాఖ తాజా ప్రకటన చేసింది. 5రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని వెల్లడించింది.ప్రస్తుతం రికార్డవుతున్న టెంపరేచర్ల కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఎండలపై ఇప్పటికే అన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్ను జారీ చేశామని చెప్పింది. హైదరాబాద్లోనూ వచ్చే 5 రోజులు ఎండల ప్రభావం తీవ్రంగా ఉంటుందని చెప్పింది. అయితే ఉదయం పూట మాత్రం పొగ మంచు పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఏప్రిల్లో టెంపరేచర్లు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఇటీవల 'హీట్ ట్రెండ్స్ ఫర్ హెూలీ' పేరిట క్లైమేట్ సెంట్రల్ అనే సంస్థ వెల్లడించింది.కాగా, 21 జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా టెంపరేచర్లు రికార్డ్ కాగా, మిగతా జిల్లాల్లో 39 డిగ్రీలకు పైగా నమోదయ్యాయి.**



అత్యధికంగా నల్గొండ జిల్లా బుగ్గబావిగూడ, నిర్మల్ జిల్లాల్లో 41 డిగ్రీల చొప్పున టెంపరేచర్లు రికార్డయ్యాయి. ఈ క్రమంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించింది.ఆదివారం ఏకంగా సగటు ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల సెల్సియస్ దాటినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలకు చేరుకోవడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. సిద్దిపేట, ములుగు, వనపర్తి జిల్లాల్లో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని ఆ శాఖ తెలిపింది. గద్వాల, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్, ఖమ్మం జిల్లా మధిర, నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి, ములుగు జిల్లా తాడ్వాయి మండలాల్లో 38.9, భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలో 38.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. మరో ఐదు రోజులపాటు పరిస్థితి ఇలాగే ఉంటుందని, ఒకటి రెండు వారాల్లో సగటు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకుంటుందని ఆందోళన నెలకొన్నది. ఈసారి వేసవిలో పగలు సగటు ఉష్ణోగ్రతల కన్నా దాదాపు 5 డిగ్రీల మేర అధికంగా నమోదవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కొన్నేండ్లుగా సగటు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నట్టు చెప్తున్నారు. నిరుడు ఎండాకాలంలో (మార్చి నుంచి మే వరకు) అత్యధికంగా భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో నమోదైంది. మే 18న 46.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈసారి అం తకు మించి నమోదయ్యే అవకాశం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. వాతావరణ శాఖ నివేదిక ప్రకారం నిరుడు మార్చిలో 35.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, ఈసారి 3న 37 డిగ్రీలు దాటడం గమనార్హం. నిరుడు మార్చి 31న అత్యధికంగా నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం లో 42.6 డిగ్రీలు నమోదైంది. ఈసారి మార్చి మొదటి వారంలోనే 40 డిగ్రీలు దాటడం ఆందోళన కలిగిస్తున్నది. జీహెచ్ఎంసీలోనూ ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని అంటున్నారు. 2021 మార్చి 3న 33 డిగ్రీలు ఉండగా, ఈ ఆదివారం 34 డిగ్రీలుగా నమోదైంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ఉదయం, సాయంత్రం వేళ ఉండే వాతావరణం చల్లగా ఉన్నా కూడా ఉదయం 10 దాటకముందే ఎండలు మండిపోతున్నాయి. ఏప్రిల్, మే నెలలు రాకముందే సూర్య దేవుడు ప్రజలపై మంటలు కురిపిస్తున్నాడు. దీంతో మార్చి నెలనే ఇలా ఉంటే ఇక ఎండాకాలం మొత్తం ఏ విధంగా ఉంటుందో అని వాతావరణ శాఖ, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మార్చి నెల మొదలైందో లేదో ఉష్ణోగ్రతలు దారుణంగా పెరిగిపోయాయి. తెలంగాణలో సగటు ఉష్ణోగ్రత 39 డిగ్రీల సెల్సియస్ పైనే ఉంటుంది. ఇప్పటికే ఎండల కారణంగా వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు అలర్ట్ ప్రకటిస్తుంది. తాజాగా మరోసారి హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో నేటి నుంచి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని స్పష్టం చేసింది. నేటి నుంచి వచ్చే 5 రోజుల పాటు ఎండలు(ఉష్ణోగ్రత) గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని పేర్కొంది. దక్షిణ దిశ నుంచి రాష్ట్రంలోకి కింది స్థాయి గాలులు వీస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రజలు అవసరం ఉంటే తప్పా ఇంట్లో నుంచి బయటకు రావద్దని హెచ్చరించింది. ఈ 5 రోజుల పాటు 40 డిగ్రీల సెల్సియస్ కు పైగా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఇక రాత్రి వేళల్లోను సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది.ఎండల తీవ్రత పెరుగుతున్న వేళ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. మధ్యాహ్నం పూట బయటకు వెళ్లకూడదు. ఉదయం 12 లోపు

మిగతా 2లో



# ఐదురోజులైనా సహాయక చర్యలు మొదలు కాలేదు

**- హరీష్ రావు**

హైదరాబాద్: ఎస్ఎల్ బిసి ఘటనపై తెలంగాణ ప్రభుత్వం తీరు బాధాకరమని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాలకు చెందిన నాయకులు ఎస్ఎల్ బిసి టన్నెల్ వద్దకు వెళ్ళారని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ టన్నెల్ లో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఘటన జరిగి ఐదురోజులవుతోంది కానీ ఇప్పటి వరకు సహాయక చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళు న్నారని.. ఢిల్లీకి హెలికాప్టర్లలోచక్కర్లు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎనిమిది మంది ప్రాణాలు ముఖ్యమా.. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? నని సిఎంను హరీష్ రావు ప్రశ్నించారు. మంత్రులు ఇంటర్వ్యూలు ఇవ్వడంలో పోటీ పడుతున్నారని, రేవంత్ కనీసం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అబద్ధాలు మాట్లాడుతాడు కాబట్టి అబద్ధాల రేవంత్ అని ఆరోపించారు. ఎజెన్సీల మధ్య సమన్వయం చేయడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ ఫెయిల్యూర్ కప్పి పుచ్చుకోవడానికే తమపై నిందలు వేస్తున్నారని హరీష్ రావు పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ను ఎవరూ ఆపలేరు: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ : దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మాదాపూర్లో హెచ్సిఎల్ టెక్ నూతన క్యాంపస్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్సిఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. తెలంగాణ రైజింగ్ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్సరంలోనే దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు సాధించామని, తెలంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఇవి, బయోటెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు.**




తెలంగాణలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారితో సమావేశమై వివిధ ప్రాజెక్టులపై నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

2001 లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హెూటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాల నిర్మాణం తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఆనాటి ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 అక్టోబర్లో అప్పటి ప్రభుత్వం ఎమ్మార్ సంస్థకు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో అయిదుగురు కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్

మిగతా 2లో



# మహాయజ్ఞం పూర్తయింది.. అసౌకర్యం కలిగితే క్షమించండి

- మహా కుంభమేళాపై ప్రధాని మోదీ వ్యాసం..
- దేనికీ పోలిక లేదు : ప్రధాని మోదీ..
- ఊహించిన దానికంటే ఎక్కువ మంది భక్తులు ప్రయాగ్రాజ్కు చేరుకున్నారు- ప్రధాని
- ఆ చిత్రాలను నేను మర్చిపోలేను

ఒక మహాయజ్ఞం ముగిసింది. 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగే మహాద్భుతాన్ని ఈ తరం చూడగలిగింది. పుణ్యస్నానాలు చేసి తరించింది. ప్రయాగ్రాజ్లో మహాకుంభమేళాతో.. త్రివేణి సంగమం పులకించింది. ఇసుకేస్తే రాలనంత జనం.. ఇసుమంతైనా చోటులేని త్రివేణి సంగమంతో నెలన్నరపాటు.. కన్నుల పండువగా సాగింది. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగిసింది.ఒక మహాయజ్ఞం ముగిసింది. 144 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగే మహాద్భుతాన్ని ఈ తరం చూడగలిగింది. పుణ్యస్నానాలు చేసి తరించింది. ప్రయాగ్రాజ్లో మహాకుంభమేళాతో.. త్రివేణి సంగమం పులకించింది. ఇసుకేస్తే రాలనంత జనం.. ఇసుమంతైనా చోటులేని త్రివేణి సంగమంతో నెలన్నరపాటు.. కన్నుల పండువగా సాగింది. జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగిసింది. ఈ 45 రోజులపాటు.. దారులన్నీ ప్రయాగ్రాజ్వైపే

మిగతా 2లో


# సిఎం రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రి

**- ఎంఎల్సి కవిత**




# బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకో..

**- రేవంత్కు కిషన్రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**



# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: రేవంత్ రెడ్డి

ప్రతినిధులతో జరిగిన తాజా చర్చల సందర్భంగా ఈ వివరాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రి గారికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015 లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి గారు అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్ గారి నేతృత్వంలో భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్ గారు, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గారితో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గారు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు...

# దంచికొట్టనున్న ఎండలు..

తిరిగి 4 తర్వాత ఏ పనులు ఉన్నా చూసుకోవాలి. అంతేకాదు ఎండలో తిరిగే వారు తప్పక నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్ల వంటివి తీసుకోవాలి. ఇలా చేస్తే శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది.ఎల్‌నినో పరిస్థితులు ఈ సీజన్‌లో కొనసాగే అవకాశం ఉన్నందున ఈ ఏడాది వేసవి కాలం భారత్‌లో వేడిగా ప్రారంభమయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శుక్రవారం తెలిపింది. ఈశాన్య ద్వీపకల్ప భారతదేశం - తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు ఉత్తర అంతర్గత కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశాలోని అనేక ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వేడిగాలులు ఉండే రోజులు అంచనా వేయబడ్డాయి.

మార్చిలో దేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది (దీర్ఘకాల సగటు 29.9 మి.మీలో 117 శాతం కంటే ఎక్కువ). వచ్చే 5 రోజులు ఎండలు.. జాగ్రత్త మార్చి నుండి మే మధ్య కాలంలో దేశంలోని చాలా ప్రాంతాలలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర విలేకరుల సమావేశంలో తెలిపారు. మార్చిలో ఉత్తర, మధ్య భారతదేశంలో హీట్‌వేవ్ పరిస్థితులు ఆశించబడవని ఆయన చెప్పారు. ఏప్రిల్-మేలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న ఎల్ నినో పరిస్థితులు, మధ్య పసిఫిక్ మహాసముద్రంలో నీటి ఆవర్తన వేడెక్కడం - వేసవి కాలం వరకు కొనసాగుతుందని, తటస్థ పరిస్థితులు ఆ తర్వాత అభివృద్ధి చెందే అవకాశం ఉందని మోహపాత్ర చెప్పారు. లా నినా పరిస్థితులు ు సాధారణంగా భారతదేశంలో మంచి రుతుపవన వర్షపాతంతో సంబంధం కలిగి ఉంటాయి. రుతుపవన కాలం రెండవ సగం నాటికి ఏర్పడే అవకాశం ఉంది.ప్రపంచవ్యాప్తంగా 1900 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 0.9 డిగ్రీల నుంచి ఒక డిగ్రీ సెల్సియస్ మేర పెరిగినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ వైకే రెడ్డి వెల్లడించారు. యూఎస్ నేషనల్ ఓషియానిక్ అండ్ స్పియరిక్ అడ్మినిస్ట్రేషన్ అధ్యయనం ప్రకారం పదేళ్లకు సగటున పెరుగుతున్న ఉష్ణోగ్రత 0.17 డిగ్రీల సెల్సియస్ నాసా లెక్కల ప్రకారం 1951 నుంచి 1980 మధ్య నమోదైన సగటు ఉష్ణోగ్రతలతో పోలిస్తే 2017లో నమోదైన సగటు ఉష్ణోగ్రత 0.9 డిగ్రీల సెల్సియస్ అధికం.

2019లో మార్చి 30 నాటికి ఎండలు తీవ్రమయ్యాయి. మహబూబాబాద్ జిల్లా గార్లలో 42.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. ఖమ్మంలో సాధారణం కన్నా 3.9 డిగ్రీలు పెరిగి 40.2 డిగ్రీల సెల్సియస్, మెదక్‌లో 3.5 డిగ్రీలు పెరిగి 41.2 డిగ్రీల సెల్సియస్, హైదరాబాద్‌లో 3.3 డిగ్రీలు పెరిగి 40.2 డిగ్రీల సెల్సియస్, నిజామాబాద్‌లో 3 డిగ్రీలు పెరిగి 41.5 డిగ్రీల సెల్సియస్, భద్రాచలంలో 2.9 డిగ్రీలు పెరిగి 41.2 డిగ్రీల సెల్సియస్, మహబూబ్ నగర్‌లో 2.8 డిగ్రీలు పెరిగి 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.గత సంవత్సరం 2020లో ఫిబ్రవరిలోనే ఎండ వేడిమి పెరిగింది.

తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఫిబ్రవరిలోనే 36 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతల నమోదయ్యాయి. మహబూబ్‌నగర్‌లో 36.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా.. మిగతా ప్రాంతాల్లో 33 నుంచి 34 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా పతనమయ్యాయి. కుమరంభీం అసిఫాబాద్ జిల్లాలో అత్యల్పంగా గిన్నెదారి, ఆసిఫాబాద్‌లలో 8.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతల నమోదైంది.

# బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..

**ఢిల్లీ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. ఇవాళ (గురువారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు.రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని.. ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు..


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మమ్మ ల్ని అడిగి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారా? అని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీ జేపీ ప్రభుత్వం డబ్బులు ఇస్తేనే అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారా.. ప్రాజెక్టులకు రూపకల్పన చే శారా? రాష్ట్రాలు ఇలా బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. లేనిది ఉన్నట్టుగా చెప్పడం అలవాటైందని, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక ప్రాజెక్టులను ఎప్పటికప్పుడు వివిధ విభాగాలతో మాట్లాడి ఉత్తరాలు రాస్తూ అభివృద్ధి పనులు జరిగేలా చూస్తున్నానని, బెదిరింపు రాజకీయాలు చేస్తే ఎవ రు భయపడేవారు లేరని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గురువారం స్పందించారు. రేవంత్ రెడ్డి మాటలను నమ్మేవారు ఎవరూ లేరని, అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని నమ్మి ఇపుడు ఆయన ఎలాంటి గాలి మాటలు మాట్లాడుతారో ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. నేనేం ఆయన, కాంగ్రెస్ పార్టీ దయా దాక్షిణ్యాలతో పార్లమెంట్ లోకి రాలేదు..నేను తెలంగాణ ప్రజలకు మాత్రమే జవాబుదారీని. రేవంత్ మాటలకు నేను జవాబుదారీని కాదు. ముఖ్యంగా ఒక్క విషయంలో అయినా ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే నేను ఒక్క ప్రాజెక్టును అడ్డుకున్నట్టు నిరూపించాలని సవాలు చేస్తున్నానని అన్నారు. చేతకాని ముఖ్యమంత్రి, దమ్ము లేని ముఖ్యమంత్రి, మాటలు చెప్పి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తే ఎలాంటి ఆర్థిక ప్రణాళిక చేస్తారో కూడా ఓ కార్యాచరణ లేదని, మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎలా డబ్బులు తెచుకుంటారో కూడా ఆయనకు ఓ క్లారిటీ లేదన్నారు. ఇటీవలే ప్రాజెక్టును కేంద్రానికి పంపారని, అది అన్ని మినిస్ట్రీలకు సర్క్యులేట్ చేయాల్సి ఉంటుందని, ఏదో ఇలా పంపగానే అలా అయిపోదు. దానికో సిస్టం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఎలాంటి అవగాహన లేకుండా దుందుడుకుగా మాట్లాడుతున్నారని చెప్పారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్‌కు తాను భయపడే వ్యక్తిని కాదని సీఎం రేవంత్ రెడ్డి పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్ అంటూ సీఎం రేవంత్ కామెంట్ చేశారు. కేసీఆర్ కోసమే కిషన్‌రెడ్డి పని చేస్తున్నారని, మెట్రో సహా ఇతర ప్రాజెక్టులను పూర్తి చేస్తే తనకు పేరుస్తుందనే కేంద్ర కేబినెట్‌లో అడ్డుకుంటున్నారని మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. తెలంగాణ కు సీఎం రేవంతా లేకపోతే నేనా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గాలి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. బెదిరింపులు, బ్లాక్ మెయిలింగ్ కు తాను భయపడే వ్యక్తిని కాదని కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రాజెక్టులను అడ్డుకున్నట్లుగా నిరూపించే దమ్ము రేవంత్‌కు ఉందా అని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, కానీ నెపం నాపై నెడుతున్నారని ఆరోపించారు. రేవంత్ సీఎం కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కిషన్ రెడ్డి అన్నారు.

# జాబిల్లి పైకి ప్రైవేట్ కంపెనీ గ్రేస్ డ్రోన్

కేప్‌కెనవెరాల్ అంతరిక్షరేసులో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయడానికి అమెరికా కీలక చర్యలు చేపడుతోంది. మరోసారి మానవ రహిత జాబిల్లి యాత్ర చేపట్టడానికి సిద్ధమైన నాసా , అంతకంటే ముందు చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ కోసం వరుసగా ప్రయోగాలు చేస్తోంది. తాజాగా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద దిగేలా ఓ ప్రైవేట్ కంపెనీ చేసిన లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. దీని ద్వారా జాబిల్లిపై సూర్య కిరణాలు ఎన్నడూ పడని ఓ బిలం పైకి డ్రోన్‌ను పంపడానికి ప్రణాళిక రూపొందించింది.ఇంట్యూటివ్ మెషీన్స్ సంస్థ అభివృద్ధి చేసిన అథీనా ల్యాండర్‌ను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్‌తో పంపించింది. నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి దూసుకెళ్లిన ఈ రాకెట్ %ో% మార్చి 6న ఉపరితలంపై దిగేలా రూపొందించారు. 15 అడుగుల ఎత్తయిన ఈ అథీనా ల్యాండర్ దక్షిణ ధ్రువానికి 100 మైళ్ల దూరంలో ల్యాండ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ప్రాంతం జెట్ బ్లాక్ బిలానికి కేవలం 400 మీటర్ల దూరంలోనే ఉంటుంది. చంద్రుడిపై సూర్య కిరణాలు ఎప్పుడూ పడని ప్రాంతంగా జెట్ బ్లాక్ బిలాన్ని



అభివర్ణిస్తుంటారు. ఈ బిలం పైకి గ్రేస్ అనే డ్రోన్‌ను పంపించడమే అథీనా ల్యాండర్ మిషన్ లక్ష్యం.

కంప్యూటర్ ప్రోగ్రామింగ్ దిగ్గజం గ్రేస్ హొపర్ గుర్తుగా ఈ డ్రోన్‌కు ఆయన పేరు పెట్టారు. మూడు అడుగులు ఉండే ఈ డ్రోన్ , జాబిల్లి ఉపరితలంపై మూడు కీలక పరీక్షలు నిర్వహించనుంది. ఇందులో హైడ్రొజన్ ఇంధన థ్రస్టర్లను ఉపయోగించారు. దీంతో డ్రోన్ ఎగురుతుంది. నావిగేషన్ కోసం కెమెరా, లేజర్లను ఏర్పాటు చేశారు. డ్రోన్ ఎగురుతుండగా, దీని లోని పరికరాలు జాబిల్లి ఉపరితలాన్ని అన్వేషిస్తాయి. ఈ ల్యాండర్‌తోపాటు ఫాల్కర్ 9 రాకెట్‌లో లూనార్ ట్రయల్ బ్లేజర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను కూడా నాసా చంద్రుడి పైకి పంపించింది. ఇది చంద్రుడి కక్షలో తిరుగుతూ జాబిల్లిపై నీటి జాడను అన్వేషిస్తుందని నాసా వెల్లడించింది. చంద్రుడిపై పరిశోధనల కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. జనవరిలో అమెరికా, జపాన్ కంపెనీలు చంద్రుడి పైకి ల్యాండర్లను పంపాయి. టెక్సాస్ కంపెనీ ఫైర్‌పై ఏరోస్పేస్ మరోవారంలో చంద్రుడిపై అడుగుపెట్టే అవకాశం ఉంది. ప్రైవేట్ సంస్థల ప్రయోగాలకు నాసా మద్దతు అందిస్తోంది. చంద్రుడిపై ల్యాండర్‌ను పంపే విషయంలో గతంలో చేసిన పొరపాట్లు ఈ సారి జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటివరకు రష్యా, చైనా, అమెరికా, చైనా, భారత్, జపాన్ దేశాలు చంద్రునిపై అడుగుపెట్టాయి.

# దాల్చిన చెక్క నీళ్లను మహిళలు రోజూ తాగాలి.. ఎందుకో తెలుసా..?

దాల్చిన చెక్కను మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. ఎక్కువగా మసాలా వంటలను చేసినప్పుడు దాల్చిన చెక్కను కూడా ఉపయోగిస్తుంటారు. దాల్చిన చెక్కను వేస్తే వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్కను మనం ఎంతో కాలం నుంచే మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం దాల్చిన చెక్క అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. దాల్చిన చెక్కను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. అయితే మహిళలకు ఇది ఎంతో మేలు చేస్తుందని వైద్యులు అంటున్నారు. దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల స్త్రీలకు ఎంతగానో మేలు జరుగుతుందని అంటున్నారు. దాల్చిన చెక్క పొడిని రోజూ మీరు తినే ఆహారాలపై చల్లి తినవచ్చు. లేదా దాల్చిన చెక్క వేసి మరిగించిన నీళ్లను కూడా తాగవచ్చు. దీంతో స్త్రీలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



**పీరియడ్స్..** ప్రస్తుతం చాలా మంది మహిళలు పీరియడ్స్ సరిగ్గా రాక అవస్థలు పడుతున్నారు. అయితే దాల్చిన చెక్క నీళ్లను తాగడం వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. దాల్చిన చెక్క నీళ్లను తాగుతుంటే హార్మోన్లు బ్యాలెన్స్ అవుతాయి. గర్భాశయానికి రక్త ప్రసరణ పెరుగుతుంది. దీంతో పీరియడ్స్ సరిగ్గా వస్తాయి. అలాగే పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (పీసీవోఎస్) అనే సమస్యతో ప్రస్తుతం చాలా మంది స్త్రీలు బాధపడుతున్నారు. అలాంటి వారు దాల్చిన చెక్క నీళ్లను తాగితే చక్కని పరిష్కారం లభిస్తుంది. ఈ నీళ్లను సేవించడం వల్ల పీసీవోఎస్ సమస్యకు చెక్ పెట్టవచ్చు. అండాశయంలో ఏర్పడే నీటి బుడగలు తొలగిపోతాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి.

**రోగ నిరోధక వ్యవస్థకు..** దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. మహిళలు గర్భంతో ఉన్నప్పుడు డయాబెటిస్ బారిన పడుతుంటారు. షుగర్ లెవల్స్ పెరిగిపోతాయి. అయితే డాక్టర్ సూచన మేరకు దాల్చిన చెక్క నీళ్లను తాగితే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అలాగే అతి మూత్ర వ్యాధి నుంచి కూడా బయట పడవచ్చు. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దాల్చిన చెక్కలో సినామాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

**హార్ట్ ఎటాక్ రాదు..** ప్రస్తుత తరుణంలో స్త్రీలకు సైతం గుండె జబ్బులు అధికంగా వస్తున్నాయి. ఇందుకు కారణం కొలెస్ట్రాల్ అధికంగా పేరుకుపోవడమే అని నిపుణులు చెబుతున్నారు. మహిళలు చాలా వరకు ఇంటి పట్టునే ఉంటారు. ఎలాంటి శారీరక శ్రమ ఉండదు. కనుక వారిలో కొవ్వు అధికంగా చేరుతుంది. దీంతో రక్త నాళాల్లో కొలెస్ట్రాల్ చేరి అది హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది. అయితే స్త్రీలు దాల్చిన చెక్క నీళ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీని వల్ల రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఇలా మహిళలకు దాల్చిన చెక్క నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. కనుక రోజూ వాటిని తాగడం మరిచిపోకండి.

# సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రి: ఎంఎల్సీ కవిత

**హైదరాబాద్:** సిఎం రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఆయన ప్రధాని నరేంద్ర మోదీ డైరెక్షన్‌లో పనిచేస్తున్నారని విమర్శించారు. ప్రతీ విషయంలో బిజెపితో సిఎం రేవంత్ రెడ్డి కలిసి పనిచేస్తున్నారని, ప్రధాని మోదీని సిఎం కలిసిన తర్వాత బిజెపి, కాంగ్రెస్ మధ్య దోస్తీ బట్టబయలైందని వెల్లడించారు. బిజెపి నాయకులే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గరుండి కాపాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తాము ప్రజల్లో ఎండగట్టగానే బిజెపి నాయకులు తమను విమర్శిస్తున్నారని, దీన్ని బట్టి ఆ రెండు జాతీయ పార్టీలు కలిసి పనిచేస్తున్నట్లు తేటతెల్లమవుతోందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి మధ్య భాగస్వామ్యం ఉందని, అందులో భాగంగానే లేనిపోని విషయాలను తెచ్చి ఆ రెండు పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీకి అంటగడుతున్నారని మండిపడ్డారు. 'తెలంగాణ భవన్‌లో గురువారం నాడు బిఆర్ఎస్ నేతలతో కలిసి ఎంఎల్సి కవిత మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఎల్సి కవిత మాట్లాడుతూ, న్యాయవాది సంజీవ రెడ్డి కోర్టులో వాదిస్తూ అందరి ముందే ఆరు నెలల క్రితమే గుండె పోటుతో మరణించారని, భూపాలపల్లిలో భూతగాదాల వల్లనే హత్య జరిగినట్లు జిల్లా ఎస్‌పి చెప్పారని, దుబాయ్‌లో ఒక వ్యక్తి నిద్రలోనే చనిపోయారని పత్రికల్లోనే వచ్చిందని, మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధం లేని ఈ సంఘటనలను బిఆర్ఎస్ పార్టీకి ఎందుకు అంటగడుతున్నట్లు..? అని నిలదీశారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామా ఇది అని మండిపడ్డారు.

# మహాయజ్ఞం పూర్తయింది..

# అసౌకర్యం కలిగితే క్షమించండి

అన్నట్లు సాగింది మహాకుంభమేళా.. చిన్న, పెద్ద తేడా లేకుండా.. కోట్ల మంది ప్రజలు ప్రయాగ్‌రాజ్ బాట పట్టారు. 45రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో 66 కోట్ల మందికి పైగా హాజరయ్యారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. చివరిరోజైన మహాశివరాత్రి నాడు.. 2కోట్ల మంది భక్తులు కుంభమేళాకు హాజరయ్యారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని మోదీ సైతం కుంభమేళాకు హాజరయ్యారు. అనేక రాష్ట్రాల సీఎంలు, సినీతారలు కుంభమేళాలో పాల్గొని.. పవిత్ర స్నానాలు ఆచరించారు. నేపాల్, భూటాన్, అమెరికా, ఇంగ్లాండ్, జపాన్ సహా అనేక దేశాల నుంచి ప్రజలు కుంభమేళాకు తరలివచ్చి సంగమంలో పవిత్ర స్నానాలు చేశారు.

కాగా.. 13 అఖాడాలు మూడు ప్రధాన పండుగలైన మకర సంక్రాంతి, మౌని అమావాస్య, బసంత్ పంచమి నాడు అమృత స్నానాలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకను విజయవంతంగా నిర్వహించింది యూపీ సర్కార్. మౌని అమావాస్య రోజు తొక్కిసలాట మినహా.. మిగతా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా యూపీ సర్కార్ అద్భుతమైన ఏర్పాట్లు చేసింది. ప్రపంచంలోని హిందువుల జనాభాలో సగం మందికి పైగా కుంభమేళాకు వచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో ఇంకా పవిత్ర స్నానాలు కొనసాగుతున్నాయి..

కాగా.. ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజులపాటు జరిగిన మహా కుంభమేళా గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బ్లాగులో ఓ కథనాన్ని రాశారు.. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి దేశవాసులు చేసిన కృషికి ముగ్ధులయ్యానని.. దీనికోసం సోమనాథ్‌ను సందర్శించి ప్రతి భారతీయుడి కోసం ప్రార్థిస్తానని ప్రధాని మోదీ చెప్పారు.. ఐక్యత అనే గొప్ప యజ్ఞం పూర్తయిందని.. కుంభమేళా యాత్ర సమయంలో భక్తులకు ఏదైనా అసౌకర్యం కలిగితే దానికి క్షమాపణలు చెబుతున్నానని మోదీ పేర్కొన్నారు.. ఇంకా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నట్లు ప్రధాని మోదీ బ్లాగ్ లో రాశారు..

మహా కుంభమేళా ముగింపు గురించి ప్రధాని మోదీ రాస్తూ.. ఈ ఐక్యతా మహా కుంభమేళా యుగ మార్పునకు సంకేతం అని రాశారు. మహా కుంభమేళా ముగిసిందని.. ఐక్యత అనే మహా యజ్ఞం పూర్తయిందన్నారు.. ఒక జాతి చైతన్యం మేల్కొన్నప్పుడు, శతాబ్దాల బానిసత్వ మనస్తత్వం.. అన్ని సంకెళ్లను అది విచ్ఛిన్నం చేసి, కొత్త చైతన్యంతో గాలిని పీల్చుకోవడం ప్రారంభిస్తుందన్నారు. జనవరి 13 నుండి ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఐక్యతా మహా కుంభ్‌లో మనం చూస్తే.. ఇలాంటి దృశ్యమే కనిపిస్తుందన్నారు.జనవరి 22, 2024న అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో, దేవుని పట్ల భక్తి ద్వారా దేశభక్తి గురించి తాను మాట్లాడానని ప్రధానమంత్రి రాశారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో, అన్ని దేవుళ్లు, దేవతలు కదిలివచ్చినట్లుంది.. సాధువులు, మహాత్ములు సమావేశమయ్యారు.. పిల్లలు.. వృద్ధులు, మహిళలు, యువకులు తరలివచ్చారు.. "దేశం చైతన్యాన్ని మనం చూశాము. ఈ మహా కుంభమే ఐక్యతకు ప్రతీక.. ఈ ఒక్క పండుగ ద్వారా 140 కోట్ల మంది దేశవాసుల విశ్వాసం ఒకేసారి కలిసి వచ్చింది. అది చాలా కష్టం! మహా కుంభమేళా పూర్తయిన తర్వాత నా మనసులోకి వచ్చిన ఆలోచనలను నేను వ్రాయడానికి ప్రయత్నించాను." అంటూ ప్రధాని మోదీ రాశారు.

తీర్థరాజ్ ప్రయాగ ప్రాంతంలో, శ్రీ రాముడు, నిషాదరాజ్ కలిసిన ఐక్యత, సామరస్యం, ప్రేమకు నెలవైన పవిత్ర ప్రాంతమైన శృంగవేరపూర్ కూడా ఉందని మోదీ రాశారు. వారి సమావేశం ఆ సంఘటన మన చరిత్రలో భక్తి - సామరస్యాల సంగమం లాంటిది. ఈ పుణ్యక్షేత్రమైన ప్రయాగ్‌రాజ్ నేటికీ మనకు ఐక్యత సామరస్యం ప్రేరణను ఇస్తుంది.

గత 45 రోజులుగా, ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగం తీరం వైపు ఎలా కదులుతున్నారో నేను చూశానని ప్రధాని మోదీ రాశారు.

సంగంలో స్నానం చేస్తున్న అనుభూతి పెరుగుతూనే ఉంది. ప్రతి భక్తుడు ఒకే ఒక్క విషయం గురించి ఆలోచిస్తున్నాడు %–% గంగా, యమున, సరస్వతి సంగమంలో స్నానం చేయడం ప్రతి భక్తుడిలో ఉత్సాహాన్ని, శక్తిని, విశ్వాసాన్ని నింపుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని నిర్వహణ నిపుణులకు, ప్రణాళిక.. విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది.ఈ రోజు మొత్తం ప్రపంచంలో ఇంత పెద్ద సంఘటనకు పోలిక లేదని.. ఇలాంటిది మరొక ఉదాహరణ లేదని ప్రధాని మోదీ రాశారు. త్రివేణి సంగమం వద్ద నది ఒడ్డున ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఎలా గుమిగూడారో చూసి ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోతోంది.

ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు..

లేదా వారు ఏ సమయంలో చేరుకోవాలో ముందస్తు సమాచారం కూడా లేదు. కాబట్టి ప్రజలు మహా కుంభమేళాకు బయలుదేరారు%ో% పవిత్ర సంగమంలో స్నానం చేసి ఆశీర్వదించబడ్డారు.%ఆ చిత్రాలను నేను మర్చిపోలేను అని ప్రధానమంత్రి అన్నారు.. స్నానం తర్వాత అపారమైన ఆనందం, సంతృప్తితో నిండిన ఆ ముఖాలను నేను మర్చిపోలేను. స్త్రీలు అయినా, వృద్ధులైనా, వికలాంగులైనా, అందరూ సంగం చేరుకోవడానికి తమకు చేతనైనదంతా చేశారు. నేటి యువ తరం భారతదేశంలోని ప్రయాగ్‌రాజ్‌కు ఇంత పెద్ద సంఖ్యలో చేరుకోవడం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది.

ఈ మహా కుంభమేళాలో పాల్గొనడానికి భారతదేశ యువత ముందుకు రావడం చాలా పెద్ద సందేశాన్ని ఇస్తుంది. భారతదేశంలోని యువతరం మన సంప్రదాయాలు, సంస్కృతిని మోసేవారనే నమ్మకాన్ని ఇది బలపరుస్తుంది.. దానిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను అర్థం చేసుకుంటుంది.. దాని పట్ల దృఢ సంకల్పం, అంకితభావంతో ఉంది.

ఈ మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ చేరుకున్న వారి సంఖ్య ఖచ్చితంగా కొత్త రికార్డు సృష్టించిందని, అయితే ఈ మహా కుంభమేళాలో ప్రయాగ్‌రాజ్‌కు చేరుకోలేని వారు కూడా ఈ కార్యక్రమానికి భావోద్వేగపరంగా అనుసంధానించబడ్డారని మోదీ రాశారు. కుంభమేళా నుండి తిరిగి వచ్చేటప్పుడు త్రివేణి తీర్థ నీటిని తీసుకెళ్లిన వారికి, ఆ నీటి చుక్కలు లక్షలాది మంది భక్తులకు కుంభ స్నానం చేసినంత పుణ్యాన్ని ఇచ్చాయి. కుంభమేళా నుండి తిరిగి వచ్చిన తర్వాత గ్రామాల్లో చాలా మందిని స్వాగతించిన విధానం, మొత్తం సమాజం వారి పట్ల గౌరవంగా తల వంచి నమస్కరించిన విధానం మరపురానిది. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని విషయం. ఇది రాబోయే అనేక శతాబ్దాలకు పునాది వేసిన విషయం..

ప్రయాగ్‌రాజ్‌లో, ఊహించిన దానికంటే చాలా ఎక్కువ సంఖ్యలో భక్తులు అక్కడికి చేరుకున్నారు. దీనికి ఒక కారణం ఏమిటంటే, పరిపాలన కూడా గత కుంభ్ ల అనుభవాల ఆధారంగా ఈ అంచనాను రూపొందించింది.. కానీ, అమెరికా జనాభాలో దాదాపు రెట్టింపు మంది ఈ ఐక్యతతో కూడిన కుంభ్ లో పాల్గొని స్నానం చేశారు. ఆధ్యాత్మిక రంగంలో పరిశోధన చేస్తున్న వ్యక్తులు కోట్లాది మంది భారతీయుల ఉత్సాహాన్ని అధ్యయనం చేస్తే, భారతదేశం తన వారసత్వానికి గర్వంగా ఉందని, ఇప్పుడు కొత్త శక్తితో ముందుకు సాగుతుందని వారు గ్రహిస్తారు. భారతదేశానికి కొత్త భవిష్యత్తును లిఖించబోయే ఈ యుగంలో మార్పు.. శబ్దం ఇదే అని నేను నమ్ముతున్నాను.. అంటూ ప్రధాని మోదీ రాశారు..

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు.




**సత్యమేవ జయతే/హత్నూర:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమీల సత్పతి ఐఏఎస్ అధికారి మాట్లాడుతూ మండలంలో మొత్తం 687 ఓటర్లు ఉండగా అందులో 615 పట్టభద్రులు ఓట్లు ఉండగా 483 పోలయ్యాయి. ఉపాధ్యాయులు 65 ఓట్లు ఉండగా 52 పోలయ్యాయి. పట్టభద్రుల ఓట్లు 80 శాతం , ఉపాధ్యాయుల ఓట్లు 78 శాతం పోలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమీల సత్పతి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా హత్నూర ఎస్సై సుభాష్ ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ పర్యవేక్షించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సత్యమేవ జయతే మనూర్ నారాయణఖేడ్ నియోజకవర్గంలో కొనసాగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో మనూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియని ఖేడ్ ఎమ్మెల్యే పట్లోల్ల సంజీవరెడ్డి గారు పరిశీలించారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్, దిగంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పురంజన్, సిద్దరెడ్డి, అమృత్, అశోక్ రావు, శంకరప్ప, ఖలెద్ తదితరులు కలరు.

## బసవేశ్వరుని సన్నిధిలో సంగమేష్ పాటిల్



సత్యమేవ జయతే మనూర్ నారాయణఖేడ్ పట్టణంలోని పురాతన శ్రీ మహాత్మ బసవేశ్వర మందిరంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లిమనూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాలిపటేల్ శివకంత్ గారు పాల్గొన్నారు.


## ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలి - తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్...





సత్యమేవ జయతే. వికారాబాద్ టౌన్.
ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలనీ యువత సన్మార్గంలో నడవాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు.మర్పల్లి మండలం లోని రావులపల్లి గ్రామంలోని పీతంబేశ్వర స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహిం చిన వికారాబాద్ ఎంఎల్ఏ తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి . గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు
స్వామి వారి తీర్థ ప్రసాదాలు పూజారులు అందచేశారు. పూజలో పాల్గొన్న వారికి నిర్వాహకులు శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ గూడెం రాములు యాదవ్ గారు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ గారు, సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోధిన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటిగారి జగదీశ్వర్,,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవి గారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వర్ గారు, రాచన్న, గారు రావులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకమును యువత సద్విని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ...



**. సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.** భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము రెండవ దశ ప్రారంభమైందని, ఈ రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.
ఈ పథకంలోని ముఖ్యాంశాలు ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయని , 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుందని తెలిపా. ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారని, ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకుంటారని అన్నారు. ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయని అన్నారు.
ఇంటర్న్ షిప్ పథకానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలని , కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ పూర్తయి ఉండాలని ఆయన తెలిపారు. గత సంవత్సర కుటుంబ ఆదాయం 8 లక్షల లోపు కలిగి ఉండాలని అన్నారు.పీఎం ఇంటర్ఎన్. షిప్. ఎంసీఏ ప్రభుత్వం.ఇన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తమ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్షిప్లను ఎంచుకోవాలన్నారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించవలసిందిగా కలెక్టర్ సూచించారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు.
అందరం కలిసి, ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సహాయం చేద్దాం అని కలెక్టర్ పిలుపునిచ్చారు.
ఏదేని సమాచారం కోసం 1800 116090 (టోల్-ఫ్రీ) ని సంప్రదించండి లేదా pminternship.mca.gov.in% ని సందర్శించాలని కలెక్టర్ సూచించారు.
ఈ క్రింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తు ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చనీ తెలిపారు.
1.%https://www.youtube.com/watch?vRCRUPP_wIVo0

2.https://www.youtube.com/

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం







**-గ్లోబల్ ప్రచారాలు, డబ్బులకు మేధావులు లొంగలేరు**

**-ప్రజాకురుక్షేత్రంలో ధర్మమే అభివృద్ధికి పట్టం కట్టనుంది**

**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు**

**చిన్న శంకరంపేట లో ఓటువేసిన ఎమ్మెల్యే**

**సత్యమేవ జయతే:మెదక్** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సర కాలంలోనే అభివృద్ధిని చూసిన మేధావులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టబోనున్నారని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు దీమా వ్యక్తంచేశారు. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్ లో ఎమ్మెల్యే ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి గ్లోబల్ ప్రచారంతో పాటు డబ్బులు పంచినప్పటికి మేధావులు ఎవరు కూడా లొంగలేరని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజాకురుక్షేత్రంలో ధర్మమే అభివృద్ధికి పట్టం కట్టనుందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం హావేళిఘణపురం మండలం, పాపన్నపేట మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించి అక్కడ ఉన్న నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెదక్, పాపన్నపేట, చిన్నశంకరంపేట, హావేళిఘణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, ఆవుల రాజిరెడ్డి, పరుశురాం, లక్కరు శ్రీనివాస్, నాగిరెడ్డి, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, సూపి లతో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, బొజ్జ పవన్, జీవన్ రావు, శ్రీనివాస్ చౌదరి, శంకర్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, తాజా మాజీ కౌన్సిలర్ లు చంద్రకళ, దాయర లింగం, గోదల జ్యోతి క్రిష్ణ, స్వరూప, ప్రవీణ్ గౌడ్, శ్రీధర్, లక్ష్మినారాయణ గౌడ్, చంద్రబోస్, పోచేందర్, మున్నా, నాగరాజు, దయాసాగర్, డిజె రితీష్, సాదిక్, మైసన్, ఆదిల్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## వికారాబాద్ జిల్లాకు అధిక నిధులు తీసుకువస్తా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్.
వికారాబాద్ జిల్లాకు అధిక నిధులు కేటాయించి రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మర్పల్లి మండలంలో 3.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కల్కోడ గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.62 కోట్ల రూపాయల వ్యయంతో అదేవిధంగా రావులపల్లి గ్రామంలో కేసారం నుండి తొర్మామిడి వరకు 1.87 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ అండ్ బి రోడ్డు పునరుద్ధరణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు.అనంతరం రావులపల్లి గ్రామంలో శ్రీ పార్వతీ సమేత పీతాంబరేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజా, కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని, గుడి చుట్టూ ప్రదక్షిణలు గావించి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇఇ శ్రవన్ ప్రకాష్, డిఇ. శ్రీధర్ రెడ్డి, పంచాయత్ రాజ్ డీఇ జితేందర్, తహసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో రాజ మల్లయ్య,స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సాగునీరు అందక అన్నదాత కన్నీటి సేద్యం చేయాల్సి వచ్చింది

**బిఆర్ఎస్ నాయకులు నక్క రవి, గాజుల కృష్ణ**

**కొండాపురం**

**ఎండుతున్న వరి చేనులు పశువులకు మేతగా**

**వదిలేస్తున్న పంటలు**

**సాగునీటి కోసం రైతులు రాత్రింబగలు యుద్ధం**

**చేయాలా**



జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి// సత్యమేవ జయతేగద్వాల జిల్లా లోని కేటి దొడ్డి మండలం చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి తెలిపారు వేసవి రాక మునుపే సాగునీరు అందక అన్నదాత కన్నీటి సేద్యం చేస్తున్నారని మండిపడ్డారు
కక్ష సాధింపు చర్యలకు పోయి రిజర్వాయర్లలో కి నీళ్లను ఎత్తిపోయకుండగా రైతాంగాన్ని గోసపెడుతుంది దుర్మార్గమైన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు

ఎండిన పంటకు ఎకరాకి పది వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు

నాడు కెసిఆర్ ముందుచూపుతో ప్రాజెక్టుల ద్వారా నీళ్లను రిజర్వాయర్లకు ఎత్తిపోయడం వల్ల చెరువులు బావుల్లో నీళ్లు మతాలు దూకాయి
కానీ నేడు కాంగ్రెస్ ఆ ప్రాజెక్టులను బద్నాం చేయడానికి రిజర్వాయర్లను నింపకుండా చెరువులను బావులను ఎండబెడుతుంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు మా ప్రాంతంలో రెండు లక్షల రుణమాఫీ రాక రైతు భరోసా రాక ఇప్పుడు పంటకు సాగునీరు ఇవ్వక రైతులు అరిగోస పడుతూ ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు తక్షణమే పంట నష్టపరిహారం కింద ఎగరాకు పదివేల రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రజా పాలన అంటూ ప్రజలను అరిగోసలు పెడితే రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తగులుతుందని తెలిపారు

## పార్వతి పరమేశ్వర కళ్యాణానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.





సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.....వికారాబాద్ మండల%శీ% పులుసు మామిడి గ్రామంలో జరిగిన శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ హాజరైనారు. ఆలయ అర్చకులు వేదపండితులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు శాలువాతో సన్మానం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో. వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ వికారాబాద్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్క యాదగిరి కొత్తగడి నగేష్. అనంత్ రెడ్డి జనార్ధన్ రెడ్డి మల్లేశం తది తరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు.



సత్యమేవ జయతే/హత్నూర:హత్నూర మండలం సాదుల్ నగర్ గ్రామంలో నిర్వహించే శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి ఉంటుందన్నారు. గతంలో నిర్వహించిన జాతర ఉత్సవాలలో ఆలయం వరకు నూతన సిసి రోడ్డును క్రీ,శేషులు నర్సింలు అడగడం జరిగిందని ఇటీవల కాలంలో ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన కోరిక మేరకు ఐదు లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. బాలయ్య అభివృద్ధికి కృషిచేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, వీరేశం, మొగులయ్య, రామరాజు, తలారి భాస్కర్, శివశంకరరావు, కృష్ణ, అజ్మత్ అలీ, సురేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మల్లేశం, కడాల కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్ గొప్ప దేశభక్తుడి అమరత్వం



సత్యమేవజయతేబితెలంగాణ

1918 ఉత్తరప్రదేశ్ లోని ఉన్నవ్ ప్రాంతం. ఒక పదమూడేండ్ల అబ్బాయిని సంస్కృతంలో మంచి పండితుడిని చేయాలని వాళ్ళ తండ్రి తపన.కాశీకి పంపి చదివించాలని కోరిక.అయితే ఆ అబ్బాయికి అది ఇష్టంలేదు.ఇంట్లోవారి బాధపడలేక ముంబాయ్ పారిపోయాడు.

అక్కడ మురికివాడలో చాలా దుర్భరమైన జీవితం గడిపాడు రెండు సం.రాలు, అప్పుడు జ్ఞానోదయం అయింది.ఈ పనికంటే సంస్కృతం చదవడమే మేలని. వెంటనే కాశీ చేరి సంస్కృతపాఠశాలలో చేరిపోయాడు.

1921వ సంవత్సరం

భారతదేశం మొత్తం గాంధీజీ సహాయనిరాకరణ ఉద్యమంతో అట్టుడికిపోతుంది.గాంధీజీ స్పీచ్ విని ఆ అబ్బాయి స్వతంత్ర పోరాటంలో పాల్గొనాలని తలచి తన స్కూల్ ముందే ధర్నా నిర్వహించి,వందేమాతరం అంటూ నినాదాలిచ్చాడు. పోలీసులు అతనిని అరెస్ట్ చేసి జడ్జి ముందు నిలబెట్టారు. నీ పేరేమిటి ? జడ్జి బాలుని అడిగాడు.అజాద్ అన్నాడా పిల్లాడు. మీ ఊరు?? స్వాతంత్రం. నీ నివాసం ఎక్కడ?? జైలు బాలుని సమాధానం.జడ్జికి కోపం వచ్చి 15 రోజులు జైలు శిక్షవేశాడు.మళ్ళీ ఏమనుకొన్నాడో ఏమో జైలు శిక్షను 15 కొరడా దెబ్బలుగా మార్చాడు.నవ్వుతూ కొరడా దెబ్బలను తింటున్న బాలుని చూసి జనం వందేమాతరం అంటూ ఆవేశంతో నినదించసాగారు.అఅప్పటికి ఆ అబ్బాయి వయసు 15 సంవత్సరాలు మాత్రమే.ఆ అబ్బాయి పేరు అప్పటి నుండి "అజాద్"గా స్థిరపడిపోయింది.అతనే చంద్రశేఖర్ సీతారాం తివారీ ఉరఫ్ చంద్రశేఖర్ ఆజాద్ భారతదేశం మరవలేని స్వాతంత్ర్య విప్లవయోధుడు.

సహాయ నిరాకరణ ఉద్యమం ఆపివేయడం,లాలాలజపతిరాయ్ ని "స్కాట్" కొట్టడం చూసిన చంద్రశేఖర్ అజాద్ అహింసా మార్గం పనికి రాదని విప్లవమార్గం వైపు మళ్ళాడు.

పండితరాంప్రసాద్,అష్ఫకుల్లాఖాన్, సర్దార్ రోహన్ సింగ్,రాజేంద్రలహిరి,భగత్ సింగ్, సుఖదేవ్ లతో కలిసి హిందూస్తాన్ సోషలిష్టు సంఘ్ ను స్థాపించాడు.1924 లో రాంప్రసాద్, రోహన్ సింగ్, అష్ఫకుల్లాఖాన్, రాజేంద్ర లహరిలతో కలిసి కకోరి రైల్ దోపిడీలో పాల్గొన్నాడు.ఈ కేసులో ఆంగ్లేయులు అందరినీ అరెస్ట్ చేయగా"అజాద్"ను మాత్రం పట్టుకోలేక పోయింది.చంద్రశేఖర్ అజాద్ చాలా తెలివిగా తప్పించుకొనేవాడు.

1927లో నౌ జవాన్ సభ,హిందూస్తాన్ సోషలిష్టు సమాజ్,న్యూ కిసాన్ సభ అనే సంస్థలను భగత్ సింగ్ సుఖదేవ్,రాజ్ గురు మొదలగువారితో కలిసి స్థాపించాడు. యువకులను విప్లవంవైపు ఆకర్షింపచేయసాగాడు.లాలా లజపతి రాయ్ మరణానికి కారకుడైన స్కాట్ అనే పోలీసాఫీసర్ ని చంపాలని పథకం రచించాడు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్,గోపాల్ తో పాటు తానూ పాల్గొన్నాడు.అయితే స్కాట్ అనుకొని స్కాండర్ అనే పోలీసును చంపారు.స్కాండర్ ను కాల్చి పారిపోతున్న భగత్ సింగ్,సుఖదేవ్ లను హెడ్ కానిస్టేబుల్ పట్టుకోగా వారిని కాపాడేందుకు విధిలేని పరిస్థితులలో అజాద్ అతనిని చంపి వీరిని తీసుకొని మాయమైనాడు.

భగత్ సింగ్ లాహోర్ బాంబు పథకాన్ని ఆజాద్ తీవ్రంగా వ్యతిరేకించాడు, ఆంగ్లేయులు అంత సహృదయులు కాదని, మన సమస్యను ప్రపంచదృష్టికి తీసుకెళ్ళాలంటే ఇంకా కొన్నిరోజులు ఆగాలని అప్పటి వరకు ఆగాలని భగత్ ను అనునయించాడు. అయితే ఆజాద్ లేని సమయం చూసి భగత్ సింగ్ లాహోర్ కోర్టులో బాంబులేసి పోలీసులకు లొంగిపోయాడు.అతనితో పాటు రాజ్ గురు,సుఖదేవ్,గోపాల్ లకు ఉరిశిక్ష విధించడం జరిగింది. ఇది విని అజాద్ హతాశు డైనాడు.జిన్నాతో పాటు కొంతమంది జాతీయనాయకులను కలిశాడు.1931 ఫిబ్రవరి 27 రాత్రి 2 గంటలప్రాంతంలో జవహర్ లాల్ నెహ్రూగారిని కలిసి భగత్ సింగ్ అమాయకుడని, ఆవేశంలో అలా చేసాడేగానీ చంపాలన్న ఉద్దేశం లేదనీ,అతనిని ఎలాగైనా కాపాడమని ప్రాధేయపడ్డాడు. అయితే నెహ్రూ నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో నిరాశగా ఆల్ ఫ్రెడ్ పార్క్ కు వచ్చి,అందుబాటులోని విప్లవకారులను హాజరవ్వమనీ,ఎలాగైనా భగత్ సింగ్ ను కాపాడుకోవాలనీ కబురుపంపారు.ఉదయం ఒక చెట్టుకు ఆనుకొని క్షుర్చొని వచ్చిన వారితో మాట్లాడుతున్న అజాద్ కు ఎందుకో అనుమానం వచ్చింది.వెంటనే తన అనుచరుడు సుఖదేవ్ రాజ్ ను అప్రమత్తం చేస్తూ తన రివాల్వర్ తో కాల్పులు మొదలుపెట్టాడు.ముగ్గురు పోలీసులు నేలకొరిగారు. కానీ ముందే పక్కా వ్యూహంతో వున్న పోలీసులు అతనిని చుట్టుముట్టారు.

లార్డ్ బాంట్, విశ్వేశ్వరసేన్ ఆజాద్ పై కాల్పులు జరుపుతూ అతని కుడితొడను గాయపరిచారు. అజాద్ బాంట్ ను కాల్చి అక్కడ నుండి తప్పించుకోవాలని చూడగానే విశ్వేశ్వరన్ ప్రతిఘటించ సాగాడు.ఆ సమయంలోనూ సహచరుడు సుఖదేవ్ రాజ్ ను కాపాడి అక్కడ నుండి తప్పించాడు. చివరికి తనను చుట్టుముట్టుతున్న పోలీసులకు పట్టుపడకూడదనుకొంటూ చివరి బుల్లెట్ వున్న తన రివాల్వర్ ను తన కణితకు గురిపెట్టుకొని కాల్చుకొని కుప్పకూలిపోయాడు. అప్పుడు అతని వయసు కేవలం 25 సం.మాత్రమే. ఎవరినైతే కాపాడాలను కొన్నాడో ఆ భగత్ ను 20 రోజుల తర్వాత ఉరితీశారు.

## మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు





కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోవడం జరిగింది సత్యమేవ జయతే వికారాబాద్ మోమిన్ పెట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కిందింటి చంద్రయ్య హఠాత్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి గారు చంద్రయ్య భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి తన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది మంచి మనసు కలిగినటువంటి మృదుస్వభావి కోపం లేని వ్యక్తి మనలో నుండి దూరమవడం చాలా బాధాకరం అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా తన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ వి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంకట్ సీఎం నర్సింలు గ్రామస్తులు బంధువులు స్నేహితులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది దైవజనులు ప్రార్థన చేసి భౌతికకాయాన్ని భూస్థాపితం చేయడం జరిగింది దైవజనులు సదాశివపేట సామెల్ ఐజాక్ బ్రదర్ బ్రదర్ దేవదాసు బ్రదర్ దాసన్న నతానియేల్ బ్రదర్ ఈ భూస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతే నారాయణఖేడ్సిర్గాపూర్ మండలం చీమల్ పాడ్ గ్రామానికి చెందిన బావుగే నీలమ్మ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 14,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కుమార్తె టీఆర్ఎస్వీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహారెడ్డి శ్రేయరెడ్డి, ఖేడ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, బిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చుందర్, నాయకులు బసవరాజ్, చింటూ నరేష్ తదితరులు ఉన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బాగంగా కల్హేర్, నిజాంపేట్ మరియై కంగ్టి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సరళి పరిశీలించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేబినారాయణఖేడ్గురువారం నాడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పలు మండలాల పోలింగ్ సరళి జరుగుతున్న విధానం తదితర మండలాల నాయకులతో చర్చించుతున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర రెడ్డి మరియు మండలం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ జెడ్పిటీసి దంపతులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ పట్టణంలోని మర్వాడీ గల్లిలోని పురాతన శ్రీ మహాత్మ బసవేశ్వర మందిరంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖేడ్ మాజీ జెడ్పిటీసి దంపతులు సంగీత జితేంద్రనాథ్ షెట్కార్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలయ పూజారి మడపతి సంతోష్ వారిని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకాంత్ పాటిల్,మనూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్, మాజీ వార్డు మెంబర్ దిగ్వాల్ మనోహర్, కల్యాణి అశోక్,ఆలయ నిర్వాహకులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనిశా అధికారులకు పట్టుబడిన ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ మరియు కానిస్టేబుల్..



సత్యమేవ జయతే - నిర్మల్ నిర్మల్ : కల్లు అమ్మడానికి లైసెన్స్ గల చోట అక్రమంగా కల్లు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవడానికి ఫిర్యాదు దారుని నుండి రూ.10,000/- రూపాయలు లంచం తీసుకుంటూ 25 ఫిబ్రవరి 2025 నాడు తెలంగాణ అవినీతి నిరోధక శాఖాధికారు లకు పట్టుబడిన నిర్మల్ జిల్లా భైంసా మండలం ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ పోలీసు స్టేషన్ లోని సబ్-ఇన్స్పెక్టర్ పాటిల్ నిర్మల మరియు కానిస్టేబుల్ సాలికె సుజాత.

"లంచం అడిగితే 1064కు డయల్ చేయండి".

సత్యమేవ జయతే



## వెంకటఖ్వాజా దర్గాను దర్శించుకునీ ఆశీస్సులు పొందిన నారాయణఖేడ్ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం కేంద్రంలో శివరాత్రి సందర్భంగా శ్రీశ్రీశ్రీ సద్గురు వెంకటఖ్వాజా సర్వమత సన్నిధిని దర్శించుకునీ గ%శీ%ధాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి .ఆ తర్వాత ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వట్పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, వెంకట్రావు, కాజా ఇస్మాయిల్, అరవింద్, ఇంతియాజ్, యాసిన్, అజ్మత్, అఖిలేష్ రెడ్డి,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొత్తపల్లి గ్రామంలో బాలుడు మృతి



సత్యమేవజయతేబినారాయణఖేడ్నిజాంపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కుర్మ విట్టల్ కొడుకు కుర్మ హనుమంతు 16 సంవత్సరాలు బాలుడు గురువారం ఉదయం తమ వ్యవసాయ క్షేత్రానికి నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో చూసుకోకుండా పాము పై అడుగు వేయడంతో పాము కాటు వేసింది సుమారు రెండు గంటల పాటు గ్రామంలో నాటువైద్యం చేసిన ఫలితం దక్కలేదు చివరిగా నారాయణఖేడ్ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేస్తుండగా ఆ బాలుడు మృతి చెందడం జరిగింది దీంతో కొత్తపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటింగ్ లో పాల్గొనీ ఓటు హక్కు వినియోగించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్గురువారం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా నాయకులు పట్లోళ్ల సంధ్యా సుధాకర్ రెడ్డి దంపతులు,ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ అనురాగ్ రెడ్డి,అన్వేష్ రెడ్డి దంపతులు తదితరులు ఓటును వినియోగించుకున్నారు.



వటవిటపిసమీపే భూమిభాగే నిషణ్ణం
సకలమునిజనానాం జ్ఞానదాతారమారాత్
త్రిభువనగురుమీశం దక్షిణామూర్తిదేవం
జననమరణ దుఃఖచ్ఛేదదక్షం నమామి!!

తాత్పర్యము: సంసార బంధములు, జనన మరణ ఋణములు తొలగించే, వట వృక్షము కింద ఆసీనుడై యోగులకు, మునులకు జ్ఞానోపదేశము చేసే వానిగా ధ్యానించ బడే, త్రిలోక వంద్యుడైన శ్రీ దక్షిణామూర్తికి నా నమస్కారములు.

# మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీకి తీరని

## మోమిన్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**సత్యమేవ జయతే వికారాబాద్** కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోవడం జరిగింది మోమిన్ పెట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కిందింటి చంద్రయ్య హఠాత్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి గారు చంద్రయ్య భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి తన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది మంచి మనసు కలిగినటువంటి మృదుస్వభావి కోపం లేని వ్యక్తి మనలో నుండి దూరమవడం చాలా బాధాకరం అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా తన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ వి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంకట్ సీఎం నర్సింలు గ్రామస్తులు బంధువులు స్నేహితులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది దైవజనులు ప్రార్థన చేసి



భౌతికకాయాన్ని భూస్థాపితం చేయడం జరిగింది దైవజనులు సదాశివపేట సామెల్ ఐజాక్ బ్రదర్ బ్రదర్ దేవదాసు బ్రదర్ దాసన్న నతానియేల్ బ్రదర్ ఈ భూస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు





సత్యమే జయతే ) వట్పల్లి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కరీంనగర్, అదిలాబాద్, మెదక్ నిజాంబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికలలో ఓటర్స్ స్వచ్ఛందంగా పాల్గొన్నారు.బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కె అశోక్ కుమార్ మాట్లాడుతూబీజేపీ పార్టీ బలపరిచిన వ్యక్తి చిన్నమై ల్ అంజిరెడ్డి విజయం సాధిస్తాండు అని కే అశోక్ కుమార్ తెలియజేశారు వట్పల్లి మండల్ మొత్తం ఓట్లు 706, పోలింగ్ అయిన ఓట్లు522పోలింగ్ శాతం 73.%నాడు పట్టభద్రులు మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత 15 రోజుల నుంచి గెలుపు కోసం కష్టపడుతున్న సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల ఇంచార్జీ లు, ప్రబరీలు, ముఖ్యమైన కార్యకర్తలు అందరూ ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోసం కష్టపడి పనిచేసినందుకు పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు.

## పూటా కో మాట మారుస్తున్న గద్వాల్ ఎంఎల్ఏ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి

**పూటా కో మాట మారుస్తున్న గద్వాల్ ఎంఎల్ఏ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి**

**- ఓట్లు వేసిన నియోజక వర్గ ప్రజలకి ఏం సమాధానం చెప్తారు.**

**- మీరు ఎట్లా అట ఆడితే అట్లా నమ్మే స్థితిలో గద్వాల్ నియోజక వర్గ ప్రజలు లేరు**

**- బీఆర్ఎస్ పార్టీ మారిన గద్వాల్ ఎంఎల్ఏ క్రిష్ణమోహన్ రెడ్డి గారి పార్టీ సభ్యత్వం ను మరియు పార్టీ నుండి సస్పెండ్ చేయాలి**

**- బండారి సునంద్ జోగులాంబ గద్వాల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు**



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్**

జోగులాంబ గద్వాల్: గద్వాల్ జిల్లా కేంద్రం లో విలేకరుల సమావేశంలో బండారి సునంద్ గారు మాట్లాడుతూ
ఓట్లేసి మిమ్మల్ని గెలిపించుకున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు గద్వాల బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే గారు మీ సొంత లాభం కోసం ఇష్టం వచ్చినప్పుడల్లా పార్టీలు మారడం సాధారణమైపోయింది. మీకు గతంలో కూడా పార్టీ మారినప్పుడు ఆది పార్టీ కండువా కాదు అని చెప్పారు. పార్టీ కండువా కు వేరే కండువకు తేడా తెలియకుండా మీరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారా?
గత ఎనిమిది నెలల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలకు మీరు అటెండ్ కాలేదా కాంగ్రెస్ లో జరిగే ప్రతి సభకు మరియు మీటింగ్లకు మరి మీరు అటెండ్ కావడం వాస్తవం కదా! ఇంకెన్నాళు ప్రజలునీ నమ్మిస్తారు.
ఇంకెన్ని రోజులు ఓట్లు వేసినా ప్రజలను నిండా ముంచుతారు మిమ్మల్ని చూసి ఓటేయలేదు
బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారి అభివృద్ధిని చూసి గద్వాల నడిగడ్డ ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపించిన మాట వాస్తవం కాదా! ఓట్లేసిన ప్రజలను నమ్మించి ఇప్పుడు మీరు ఆటా ఆడుతున్నారు అనేది గద్వాల ప్రజలన్నీ గమనిస్తా ఉన్నారు. ఇకపై మీ ఆటలు సాగవు.!
సుప్రీంకోర్టు లో పార్టీ ఫిరాయింపుల కేసు తుది దశ చేరుకొన్నా తరుణంలో మీ వెన్నులో భయం పుట్టుకొచ్చింది కచ్చితంగా ఉప ఎన్నిక వస్తుంది అని అన్నారు
గద్వాల ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ ని గెలిపిస్తారు మీరు మళ్ళీ పార్టీ లోకి రావడానికి వీలు కూడా లేదు.
పార్టీ మారిన ఎంఎల్ఏ లకు మళ్ళీ బీ ఆర్ ఎస్ లో జాయిన్ చేసుకొనే ప్రసక్తే లేదు అని కేసీఆర్ గారు కేటీఆర్ గారు మొన్న నే చెప్పారు 10 నియోజక వర్గలలో మళ్ళీ ఉప ఎన్నికలు రావడం ఖాయం అని అన్నారు.
పార్టీ మారిన ఎంఎల్ఏ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి పార్టీ సభ్యత్వం ను మరియు పార్టీ నుండి కూడా సస్పెండ్ చేయాలి అని బండారి సునంద్ గారు అన్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, రవీందర్లు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల పైన నిర్లక్ష్యం చూపుతున్న తెలంగాణ ప్రభుత్వం

## - తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కార్యదర్శి అలుగు వర్షిని నీ సస్పెండ్ చేయాలి

**- అధికరుల లోపం వల్లే విద్యార్థుల ప్రాణాలు పోతున్నవి**

**- పాఠశాల విద్యార్థులను పట్టించుకోని జెపి నగర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్**

**- హాలిడే అటెండెన్స్ రిజిస్టర్లో విద్యార్థులు ఉన్నారు కూడా గుర్తించలేని డ్యూటీ టీచర్స్**

**- గురుకుల పాఠశాల విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదు**

**- వనపర్తి జిల్లా స్వేరో ఉపాధ్యక్షుడు తోలు రామకృష్ణ**

సత్యమేవ జయతె - నాగర్ కర్నూల్నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి జెపి నగర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరము చదువుతున్నటువంటి ఒమేష్ అనే విద్యార్థి విద్యార్థితో పాటు ఇంకా పలువురు విద్యార్థులు
మహాశివరాత్రి రోజు వెల్దండా మండలం గుండాల గ్రామంలో ఉన్న కోనేరులో ఈత కొట్టడానికి వెళ్లారు
వెళ్లినటువంటి విద్యార్థులలో



ఒమేష్ అనే విద్యార్థి కోనేరులోనీ నీటి బురుదలో ఇరుక్కుపోయి గల్లంతయ్యాడు
ఇప్పటికీ చాలామంది విద్యార్థులు తెలంగాణ గురుకుల పాఠశాల సోషల్ వెల్ఫేర్ లోని రకరకాల అవస్థకు గురవుతూ
మరణించడం జరుగుతుంది
తమ పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకొని మంచి స్థాయిలో ఎదిగి తమకు భరోసాగా ఉండాలని ఎంతోమంది తల్లిదండ్రులు వాళ్ళ ఆశలు కన్నీటిపాలుగా మారుతున్నది కనీసబాధ్యత లేకుండా వావారిస్తున్న గురుకుల పాఠశాల సిబ్బంది
ఇలా మారడానికి కారణం గురుకుల పాఠశాల సెక్రటరీ కారణం
గతంలో చాలామంది సెక్రటరీలు పనిచేశారు కానీ ఈ విధంగా ఎప్పుడు జరగలేదు ప్రస్తుతం ఉన్న కార్యదర్శి తెలంగాణలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల పైన నిర్లక్ష్యం చూపడం చాలా బాధాకరమైన విషయం
ప్రస్తుతం కొనసాగుతున్నటువంటి సెక్రటరీ సంవత్సరకాలం ఐతున్న ఇప్పటికీ నాగర్కర్నూల్ జిల్లా వచ్చిన దాఖలు కూడా లేవు ఇక్కడ ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పనితీరు ఉదయం సాయంత్రం విద్యార్థులను ఒక రెండు నిమిషాలు చక్కగా కూర్చోబెట్టి నాలుగు ఐదు యాంగిలలో సెల్ ఫోన్ లో తీసిన ఐదు ఫార్వర్డ్ ఫొటోస్ ను చూసి పనితీరులు గుర్తిస్తారు
ఈ విధంగా గురుకులాల్లో విద్య వ్యవస్థ ఉంటే వచ్చే పోటీ ప్రపంచంలో బీసీ ఎస్టీ ఎస్సీ విద్యార్థులు చాలా వెనుకబడి పోతారు
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల కార్యదర్శి తన పనితీరును మార్చుకొని యెడల పెద్ద ఎత్తున జిల్లాలలో ఉన్నటువంటి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

# ఈ నిర్లక్ష్యానికి అంతం లేదా?



సత్యమేవ జయతే - వనపర్తి వనపర్తి : వనపర్తి జిల్లా మున్ననూర్ గ్రామానికి చెందిన ఓమేష్ అనే విద్యార్థి జెపి నగర్ గురుకుల స్కూల్ లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు.

నిన్న శివరాత్రి సందర్భంగా స్కూల్ నుండి తప్పించుకొని వచ్చి,వెల్దండ మండలం గుండాల గ్రామంలో గల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంకు వచ్చి స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు సొరంగంలో పడి మరణించాడు.ఇప్పటికీ విద్యార్థి బాడీ దొరకలేదు.

ఓమేష్ కుటుంబసభ్యులను కలిశాను తీరని దుఃఖంలో ఉన్నారు.గురుకులాల్లో వరుస మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గురుకులాల పర్యవేక్షణ,నిర్వహణ పూర్తిగా లోపభూయిష్టంగా మారింది.

విద్యార్థి ఎవరికీ తెలియకుండా బయటకు ఎలా వస్తాడు? ప్రిన్సిపల్ ఏం చేశాడు?

వాచ్ మెన్ ఉన్నా పిల్లలు ఎలా బయటకు వెళ్లారు?

రేవంత్ రెడ్డి కలెక్టర్లు,అడిషనల్ కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశాలిచ్చినా ఇలాంటి విషాద ఘటనలు జరగడం ఏంటి? విద్యాశాఖ మంత్రి,ముఖ్యమంత్రి ఎందుకు పేద

# కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి గైర్హాజరు..

## వచ్చేనెల 5కు విచారణ వాయిదా

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణ భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి కాసం వేంకటేశ్వర్లు సీఎం రేవంత్‌రెడ్డిపై దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసు విచారణను గురువారం ప్రజాప్రతినిధుల కోర్టు చేపట్టింది. సీఎం రేవంత్‌రెడ్డి కోర్టుకు హాజరుకాకపోవడంతో ఆయన తరఫున గైర్హాజరు పిటిషన్‌ను కోర్టుకు సమర్పించడంతో కోర్టు అంగీకరించి వచ్చేనెల 5కు విచారణను వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



బీజేపీ పార్టీ అధికారం చేపడితే రిజర్వేషన్లను పట్టించుకోదని రేవంత్ చేసిన వాఖ్యల పట్ల తమ పార్టీ పరువు ప్రతిష్టకు భంగం వాటిల్లే ప్రమాదముందని ఫిర్యాదుదారుడు కాసం కోర్టులో పరువు నష్టం దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు సీఎం కోర్టుకు హాజరుకాలేదు. ఫిర్యాదుదారుడి వాంగ్మూలంతోపాటు సాక్షుల వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసింది. ప్రముఖ టీవీ ఛానళ్లలో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో వచ్చిన కథనాలకు సంబంధించిన క్లిప్పింగ్‌లను సాక్ష్యాధారాలుగా కోర్టుకు సమర్పించారు.గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగ సభలో రేవంత్ చేసిన ప్రసంగం పట్ల బీజేపీ పార్టీ సీరియస్‌గా పరిగణించి కోర్టును ఆశ్రయించింది. ఫిర్యాదుదారుడి సాక్ష్యంతోపాటు సాక్షుల సాక్షాధారాల్ని పరిశీలించిన పిదప కోర్టు కేసు విచారణ కొనసాగిస్తుంది. నిందితుడు రేవంత్ తరఫున న్యాయవాది నేరం చేయలేదని రుజువుచేయాల్సి ఉంటుంది.

# పోలింగ్ ముగిసింది.. గెలిచేదెవరు..

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను లెక్కిస్తారు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహించడంతో ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. మొత్తం మూడు స్థానాలకు పోలింగ్ జరిగినప్పటికీ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగింది. ఎవరు గెలిచినా మూడో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 56 మంది అభ్యర్థులు ఉన్నా.. నాలుగు, మూడు స్థానాల్లో నిలిచే అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియతోనే విజేత తేలే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇంతకీ పోలింగ్ ముగిసింది. విజేత ఎవరనేదానిపై ఎవరి అంచనాలు వారివి. ఓటింగ్ సరళి ఆధారంగా ఎవరికి విజయవకాశాలు ఎక్కువుగా ఉన్నాయో తెలుసుకుందాం.

గెలుపు అవకాశాలు ఎవరికంటే..

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటినుంచి బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ ప్రచారం నిర్వహించింది. బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీచేశారు. ఈ ఇద్దరూ విజయంపై ధీమాగా ఉన్నారు. పార్టీ కేడర్‌తో పాటు ఆర్థికంగా బలవంతులు కావడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటికీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనేది ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. తుది ఫలితం ఎలాఉన్నా.. మొదటి మూడు స్థానాల్లో మాత్రం నరేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ నిలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ముగ్గురిలో రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లు అధికంగా పొందిన అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీ వాదం గట్టిగా వినిపించింది. బీసీ సామాజికవర్గానికి చెందిన పట్టభద్రులు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని డిసైడ్ అయితే మాత్రం ప్రసన్న హరికృష్ణ మొదటి లేదా రెండో ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి.. టికెట్ రాకపోవడంతో బీఎస్పీ నుంచి బరిలోకి దిగిన ప్రసన్న హరికృష్ణ వైపు పట్టభద్రులు మొగ్గుచూపారనే ప్రచారం ఎక్కువుగా జరుగుతోంది. ప్రధానపోటీ మాత్రం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ మధ్య ఉండొచ్చని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మూడోస్థానానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందనే చర్చ



జరుగుతోంది.

రెండో ప్రాధాన్యత ఓటుతో..

ప్రసన్న హరికృష్ణ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ సానుభూతిపరుడిగా ఉన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఆయన అధికారపార్టీ వైపే ఉంటారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో కొందరు ప్రసన్న హరికృష్ణకు లోపాయికారిగా సహకరించారనే ప్రచారం జరిగింది. దీంతో నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన కాంగ్రెస్ సానుభూతిపరులు తప్పకుండా రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంది. అలాగే అంజిరెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నుంచి పోటీచేస్తున్న శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లలో ఎక్కువమంది ప్రసన్న హరికృష్ణకు రెండో ప్రాధాన్యత ఇచ్చే ఛాన్స్ ఉంది. దీంతో రెండో ప్రాధాన్యత ఓటుతో ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం గట్టిగా వినిపిస్తోంది..

గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో హీట్ పుట్టించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. బ్యాలెట్ బాక్సులను ఎన్నికల అధికారులు భారీ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.%గత వారం పది రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో హీట్ పుట్టించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఒక స్థానానికి.. కృష్ణా-గుంటూరు జిల్లాల్లో ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నంలో టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ నిర్వహించారు అధికారులు.

కృష్ణా- గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో హోరాహోరీ ఫైట్ నడిచింది. ఇక్కడ టీడీపీ, పీడీఎఫ్ మధ్యే ప్రధాన పోటీ ఉంది. తెలుగుదేశం నుంచి ఆలపాటి రాజా బరిలో నిలవగా.. పీడీఎఫ్ నుంచి కేఎస్ లక్ష్మణరావు పోటీ చేశారు. ఇక.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 10మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. అయితే.. ఇక్కడ కేవలం టీచర్స్ యూనియన్స్ మధ్యే ప్రధానంగా పోటీ ఉంది. ప్రస్తుతం పోలింగ్ ముగియడంతో కాసేపట్లో బ్యాలెట్ బాక్స్‌లను విశాఖకు తరలించనున్నారు ఎన్నికల అధికారులు. ఇదిలావుంటే.. ఉభయ గోదావరి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ కేంద్రాల దగ్గర డబ్బుల పంపిణీ వివాదాస్పదంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గమైన పిఠాపురంలో ఓటుకి నోటు అంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ వీడియో రిలీజ్ చేయడం చర్చనీయాంశమైంది.

అటు తెలంగాణలోనూ మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. అయితే.. ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణలో జనరల్ ఎలక్షన్స్‌ను తలపించాయి. ఇక్కడ మూడు ఎమ్మెల్సీల్లో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నికలు జరిగాయి. మొత్తం 90 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పట్టభద్రులు, టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్‌లో ఒక టీచర్స్ స్థానానికి, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. గ్రాడ్యుయేట్ స్థానంలో బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీగా పోరాడాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ మాత్రం ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉంది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్‌లో ఒక టీచర్స్ స్థానానికి.. వరంగల్, ఖమ్మం, నల్గొండలో మరో టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ పూర్తయింది. అయితే.. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల్లో మాత్రం ఉపాధ్యాయ సంఘాల మధ్యే ఫైట్ నడిచింది. అటు.. పోలింగ్ కేంద్రాల దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేయగా.. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌లోని పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

## వికలాంగులకు శుభవార్త . మార్చి 3 నుండి అర్హుల ఎంపికకు ప్రతేక శిబీరం.

## జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి ప్రకటన.

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.వికారాబాద్ జిల్లాలోని వికలాంగులకు ఉచితంగా ఉపయోగ పరికరాలను అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నారు ఇందులో భాగంగా వచ్చి మూడు నుండి మార్చి 5 వరకు దివ్యాంగుల శిబిరాన్ని నిర్వహించినట్లు వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ఉమా హారతి ఒక ప్రకటన లో తెలిపారు.. భారత రాష్ట్ర ప్రభుత్వం ఏడి ఐ పి పథకం కింద గుర్తించబడిన మరియు అర్హత

కలిగిన దివ్యాంగులకు ఉచితంగా సహాయం చేస్తుందని అన్నారు. ఇందుకోసం వికారాబాద్ ధర్మవిద్యాలయం పాఠశాలలో రావాలని దివ్యాంగులకు తెలియజేశారు .

## సింగరేణి భవన్ లో ప్రముఖ కవి జయరాజ్ పదవీ విరమణ కు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.






సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్...సింగరేణి కార్మికుడు, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత జయరాజు గారి పదవీ విరమణ సభలో పాల్గొని అభినందనలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లా డుతూ పదవీ విరమణ చేసిన జయ రాజ్ చేసిన సేవలు మరువలేనివి అని ఆయన కొనియాడారు.ఈ కార్య క్రమంలో జయరాజ్ కుటుంబ సభ్యులు కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు



మర్పల్లి లో రూ. 3.49 కోట్లతో అభివృద్ధి పనులు వికారాబాద్ జిల్లాకు అధిక నిధులు కేటాయించి రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మర్పల్లి మండలంలో రూ.3.49 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు కల్కొడ గ్రామం కేసారం నుంచి తోరుమామిడి వరకు 1.62 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రోడ్ల పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని గడ్డం ప్రసాద్ కుమార్ గారు ఆదేశించారు.ఇందులో వ్యవసాయ శాఖ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు

## ఇందిరమ్మ కాలం నాటి నియంతృత్వ రోజులు వచ్చాయి

## తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్

## హరీష్ రావును పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదు

మేడిగడ్డ బ్యారేజీలోని ఒక పిల్లర్ చూడటానికి వెళ్లిన రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీలను తాము అడ్డుకోలేదని కానీ ఈనాడు రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ కాలం నాటి నియంతృత్వ పాలనను మళ్లీ చూస్తున్నామని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ఆరోపించారు. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి ఏడుసార్లు ఎమ్మెల్యేగా రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎంతో అనుభవం ఉన్న హరీష్ రావు ను పోలీసులు నాగర్ కర్నూల్ వద్ద అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను పరిశీలించడానికి వెళ్తున్న హరీష్ రావును ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అడ్డుకోవడం తగదన్నారు. రక్షణ బృందాలు సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విలఫమైందని టన్నెల్‌లోకి వెళ్లేందుకు హరీష్ రావు తదితరులకు అనుమతి ఇవ్వలేదన్నారు. సహాయ చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు ఎవరు రాలేదనీ ప్రజాప్రతినిధులు మంత్రిని కలవకూడదా..? ప్రమాదానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడకూడదా..? ఇదెక్కడి ప్రజా పాలన..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజా వరప్రసాద్ నిలదీశారు. ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమే అనీ 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా..? కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్ అని తెలిపారు. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందిని ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదని విమర్శించారు..

సత్యమేవ జయతే



# బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే ఎస్-ఎల్‌బిసి ప్రమాదం

**అధికారంలో ఉన్నన్నాళ్లు ప్రాజెక్టును పట్టించుకోలేదు**

**టన్నెల్‌లో నీటి తొలగింపు పనులు చేపట్టలేదు డీవాటరింగ్‌కు**

**కనీసం కరెంట్ కూడా ఇవ్వలేదు అప్పుడే ప్రాజెక్టును**

**పూర్తి చేసి ఉంటే గ్రావిటీ ద్వారా 30టిఎంసిల నీళ్లు**

**దక్కేవి రెండుమూడు రోజుల్లో సహాయక**

**చర్యలు పూర్తి మూడు నెలల్లో సొరంగం**

**పనులు పునఃప్రారంభం : మంత్రి ఉత్తమ్**



అచ్చంపేట/దోమలపెంట: ఎస్ఎల్‌బిసి ప్ర మాదానికి కారణం బిఆర్ఎస్ నిర్లక్ష్యమేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. డీ వాటరింగ్‌కు కరెంట్ ఇవ్వలేదని ఆరోపించారు. ప్రజల ఆకాంక్ష మేరకే తమ పాలన ఉంటుందని అ న్నారు బిఆర్ఎస్ పార్టీ సమర్థవంతంగా ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే ఇప్పటికే 3 నుంచి 4 లక్షల ఎకరాలకు నీరు అందేదని
అన్నారు. హరీష్ రావుకు సిగ్గుండాలని ఆక్షేపించారు. ఆ పార్టీ హయాంలో ప్రతిపక్ష నేతలకు ప్రాజెక్టు చూసేందుకు కూడా వెళ్లనీయలేదని అన్నారు. తాము మాత్రం వారిని అలా చేయలేదని అన్నారు. దేవాదుల ప్రాజెక్టులో ఐదు మంది చనిపోతే ఐదు ఏళ్ల తర్వాత ఎముకలు బయటికి తీసిన విషయం హరీష్ రావు గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పూర్తయితే గ్రావిటి ద్వారా 30 టిఎంసీలు తెలంగాణకు వస్తాయనే విషయాన్ని ఆయన మరిచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు. కాగా దేశంలోని నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సొరంగ పనులు ప్రారంభించనున్నట్లు ఎస్ఎల్‌బిసి క్యాంపు కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంత రావుతో కలిసి పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు.

రెండు మూడు నెలల్లో ఎస్ఎల్‌బిసి సొరంగ పనులను ప్రారంభించడం తన యొక్క దృఢ సంకల్పమని మంత్రి వివరించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గన్వేషణకు ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్‌లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం ద్వారా డిబిఎం ముందు భాగం చేరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సొరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు. ఆర్మీ, నేవీ, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నాట్లు టిబిఎం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటకు తేవడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.

సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతిక పర్జినంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని, సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీంలకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఆర్మీ, నేవీ, ఎన్డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకుని పూర్తి ప్రణాళికతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలకు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. అంతకు ముందు రాష్ట్ర ప్రభుత్వం విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పి గైక్వాడ్ రఘునాథ్, టిఎస్ఎస్‌పిడిసిఎల్‌సి ఎండి ముషారఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెని ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెని బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు.

బిఆర్ఎస్‌ది గ్లోబల్ ప్రచారం

బిఆర్ఎస్ వ్యవహరిస్తున్న ధ్వంద వైఖరి ఏమిటో తనకు అర్థం కావడం లేదని మంత్రి విమర్శించారు. వాళ్లది గ్లోబల్ ప్రచారంగా అభివర్ణించారు.

# తాగునీటికే తొలిప్రాధాన్యం




హైదరాబాద్ : కృష్ణా నదీ నీటి వినియోగంలో రెండు తెలుగు రాష్ట్రాలు తా గునీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కెఆర్ఎంబి) నిర్దేశించింది. తర్వాతే రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటల కోసం నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఉ న్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని బోర్డు స మావేశం నిర్ణయించింది. గురువారం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోరు ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో జలసౌధలో జరిగిన ప్రత్యేక సమావేశం ఆమేరకు ఇరు రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసింది. ప్రతి పదిహేను రోజులకోసారి సమీక్ష చేసుకుని నీటి నిల్వల ఆధారంగా వినియోగించుకోవాలని బోర్డు సూచించింది. ఈ సమావేశానికి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమా ర్,ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఈఎన్సీ వెం కటేశ్వరరావు, ఇరు రాష్ట్రాల ఇంజనీర్లు హాజరయ్యారు. గత మూడు రోజులుగా చోటుచేసుకు న్న పరిణామాలను చర్చించారు.

# డోబ్రియల్ కన్నుగప్పి ఫారిన్‌టూర్!

**అటవీశాఖలో కొందరు అధికారుల**

**నిర్వాకం 'ఎకోటూరిజం' అధ్యయనం**

**ముసుగులో అడ్డగోలు వ్యవహారం**

**సంబంధిత మంత్రి, ఉన్నతాధికారి**

**అనుమతి లేకుండానే కెన్యా,**

**టాంజానియాకు జిఎడి అనుమతితో**

**వెళ్లొచ్చిన అధికారుల బృందం**

సిఎంకు, కేంద్ర అటవీశాఖకు ఫిర్యాదు

మన తెలంగాణ/హైదరాబాద్ : ఆ శాఖ ఉన్నతాధికారికి తెలియకుండానే ఆ శాఖలో పనిచేసే ఏడుగురు అధికారులు విదేశీ టూర్‌కు వెళ్లారు. ఈ వి దేశీ పర్యటనకు ఆ శాఖ ఉన్నతాధికారితో పాటు సంబంధిత మంత్రి అనుమతి ఉండాలన్నా నిబంధనను సైతం పక్కనబెట్టి ఈ ఏడుగురు అధికారులు విదేశీ టూర్‌కు వెళ్లడం విశేషం. ఈ విదేశీ టూర్‌కు విచిత్రంగా జిఏడి అనుమతి ఇవ్వడం, ఈ విష యం కనీసం మంత్రి కొండా సురేఖకు కూడా తెలియకపోవడంతో ఈ విషయం కాస్త వివాదస్పదమయ్యింది. ప్రస్తుతం ఈ ఏడుగురు అధికారుల టూ ర్‌కు సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారి సిఎంకు, కేంద్ర అటవీశాఖకు ఫిర్యాదు చేయనున్నట్టుగా తెలిసింది.రాష్ట్రంలో ఎకోటూరిజాన్ని అభివృద్ధి చే యడానికి ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా అటవీశాఖ, టూరిజం, రెవెన్యూ, దేవాదాయ శాఖకు చెందిన అధికారులు కొన్ని దేశాలు, రాష్ట్రాల్లో పర్యటించి ఆయా దేశాలు, ఆయా రా ష్ట్రాల్లో అక్కడ ఎకో టూరిజానికి సంబంధించి ఎ లాంటి చర్యలు చేపట్టారు, అక్కడి పాలసీకి సంబంధించిన విధి, విధానాలు అధ్యయనం చేయాలని ప్రభుత్వం సూచించింది.

అందులో భాగంగా ఎకో టూరిజం పాలసీ రూపకల్పనలో అటవీ, దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ముఖ్యపాత్రదారిగా అటవీశాఖ ఉండాలని ప్రభుత్వం సూచించింది.ప్రభుత్వ ఆదేశాలను ఆసరాగా చేసుకొని కొందరు అటవీశాఖకు చెందిన అధికారులు ఆ శాఖ పిసిసిఎఫ్ (అటవీ సంరక్షణ అధికారి, డోబ్రియల్‌కు) సమాచారం ఇవ్వకుండా, కనీసం ఆయన అనుమతి లేకుండానే కెన్యా, టాంజానియా పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు ఈనెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు అక్కడ పర్యటించారు. అయితే, ఈ ఏడుగురు విదేశీ పర్యటనలకు వెళ్లేటప్పుడు అటవీశాఖ ఉన్నతాధికారి డోబ్రియల్ నుంచి అనుమతి తీసుకోకుండా జిఏడి నుంచి మాత్రమే అనుమతి తీసుకొని ఈ పర్యటనకు వెళ్లడం విశేషం. ఈ పర్యటనకు సంబంధించి కనీసం సమాచారం మంత్రి కొండా సురేఖకు కూడా తెలియదని ఆ శాఖ అధికారులు పేర్కొంటుండడం గమనార్హం.

ఈనెల 18వ తేదీన కెన్యా పర్యటనకు జిఏడి అనుమతి

ఈనెల 18.02.2025వ తేదీన జిఓ ఆర్‌టి నెంబర్ 224ను జారీ చేస్తూ జిఏడి స్పెషల్ (ఏ) డిపార్ట్‌మెంట్ ఈ విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. కెన్యా పర్యటనకు వెళ్లిన వారిలో సునీతా ఎం.భగవత్ (అడిషనల్ పిసిసిఎఫ్) (అడ్మిన్), శాంతారం (ఐఎఫ్ఎస్, ఫీల్డ్ డైరెక్టర్ (ప్రాజెక్టు టైగర్), డా.సునీల్ ఎస్.హేరామంత్ (ఐఎఫ్ఎస్, జూపార్క్, డైరెక్టర్), డా.జి.చంద్రశేఖర్ రెడ్డి (ఐఎఫ్ఎస్, ప్రిన్సిపల్ సెక్రటరీ, టు సిఎం), రాజశేఖర్ పెట్లా (ఐఎఫ్ఎస్, నల్లగొండ, డిఎఫ్ఓ), రోహిత్ గోప్డీ, (ఐఎఫ్ఎస్, డిఎఫ్ఓ, నాగర్‌కర్నూల్), ఎల్.రంజిత్ నాయక్, (ఐఎఫ్ఎస్, ఈడీ ఎకో టూరిజం, టిజిఎఫ్‌డిసి)లు అధికారులు ఉన్నారు. ఈ ఏడుగురిలో ఒకరిద్దరూ వారి దగ్గరి బంధువులు కూడా ఉండడం, వారికి ఈ పర్యటనకు ఎలాంటి సంబంధం లేకున్నా కావాలనే వారిని కూడా ఈ పర్యటనకు తీసుకెళ్లారని అటవీశాఖ వర్గాలు ఆరోపిస్తున్నాయి.




సింగపూర్, ఆస్ట్రేలియా పర్యటనలు%ౌ.

%కెన్యా పర్యటనకు ముందు సింగపూర్, ఆస్ట్రేలియా దేశాలకు అధికారుల బృందాలను పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొందరు ఈ రెండు దేశాల పర్యటన జరగకుండా సచివాలయంలో ఫైలును తొక్కిపెట్టి ముందుగా కెన్యా పర్యటనకు వెళ్లినట్టుగా అటవీశాఖ అధికారులు ఆరోపిస్తున్నారు. సింగపూర్, ఆస్ట్రేలియా పర్యటనలో ఈ అధికారుల పేర్లు లేకపోవడం వల్లే ఈ పర్యటన ఫైలును తొక్కిపట్టి, ఈ ఏడుగురు అధికారులు కెన్యా, టాంజానియాలకు వెళ్లారని ఆ శాఖ అధికారులు విమర్శిస్తున్నారు. అయితే అటవీశాఖ అధికారులతో పాటు ఈ పర్యటనకు దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులను తీసుకెళ్లాలని గతంలో ప్రభుత్వం సూచించినా కనీసం ఈ విషయాన్ని వారు పట్టించుకోలేదని, కావాలనే ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆ శాఖ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌ల

ఎకో టూరిజం పాలసీ అమలుకు తెలంగాణ అటవీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహారించనుంది. ఈ కార్పొరేషన్ ద్వారానే ఎకో టూరిజం ప్రాజెక్టులను అమలు చేయనున్నారు. ఎకో టూరిజం ప్రాజెక్టుల ఆమోదానికి ఎకో టూరిజం ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తారు. ఎకో టూరిజం కేంద్రాల అభివృద్ధికి పిపిపి పద్ధతుల్లో నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ ఆర్), ఇతర నిధులను సమీకరించాలని అటవీశాఖ భావిస్తోంది. మొత్తంగా ఎకో టూరిజం కేంద్రాల నిర్వహణ అనేది పూర్తిస్థాయిలో ప్రభుత్వ పరంగా అటవీశాఖ ద్వారా నిర్వహించకుండా ప్రైవేటు ఏజెన్సీలకు బాధ్యతలు ఇస్తే మరింత పకడ్బందీగా అమలు చేసే అవకాశం ఉందని అధి కారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. అడ్వెంచర్, రిక్రి యేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ వైల్డ్‌లైఫ్, హెరిటేజ్- కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని ఎకో టూరిజం ప్రదేశాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు ఈనెల 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు అక్కడ పర్యటించారు. అయితే, ఈ ఏడుగురు విదేశీ పర్యటనలకు వెళ్లేటప్పుడు అటవీశాఖ ఉన్నతాధికారి డోబ్రియల్ నుంచి అనుమతి తీసుకోకుండా జిఏడి నుంచి మాత్రమే అనుమతి తీసుకొని ఈ పర్యటనకు వెళ్లడం విశేషం. ఈ పర్యటనకు సంబంధించి కనీసం సమాచారం మంత్రి కొండా సురేఖకు కూడా తెలియదని ఆ శాఖ ఉద్యోగులు పేర్కొంటుండడం గమనార్హం.

ఈనెల 18వ తేదీన కెన్యా పర్యటనకు జిఏడి అనుమతి

ఈనెల 18.02.2025వ తేదీన జిఓ ఆర్‌టి నెంబర్ 224ను జారీ చేస్తూ జిఏడి స్పెషల్ (ఏ) డిపార్ట్‌మెంట్ ఈ విదేశీ పర్యటనకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. కెన్యా పర్యటనకు వెళ్లిన వారిలో సునీతా ఎం.భగవత్ (అడిషనల్ పిసిసిఎఫ్) (అడ్మిన్), శాంతారం (ఐఎఫ్ఎస్, ఫీల్డ్ డైరెక్టర్ (ప్రాజెక్టు టైగర్), డా.సునీల్ ఎస్.హేరామంత్ (ఐఎఫ్ఎస్, జూపార్క్, డైరెక్టర్), జి.చంద్రశేఖర్ రెడ్డి (ఐఎఫ్ఎస్), రాజశేఖర్ పెట్లా (ఐఎఫ్ఎస్, నల్లగొండ, డిఎఫ్ఓ), రోహిత్ గోప్డీ, (ఐఎఫ్ఎస్, డిఎఫ్ఓ, నాగర్‌కర్నూల్), ఎల్.రంజిత్ నాయక్, (ఐఎఫ్ఎస్, ఈడీ ఎకో టూరిజం, టిజిఎఫ్‌డిసి)లు అధికారులు ఉన్నారు. అయితే ఈ పర్యటనలో ఒకరిద్దరూ దగ్గరి బంధువులు కూడా ఉండడం, వారికి ఈ పర్యటనకు ఎలాంటి సంబంధం లేదని కావాలనే వారిని కూడా ఈ పర్యటనకు తీసుకెళ్లారని ఆ శాఖ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

సింగపూర్, ఆస్ట్రేలియా పర్యటనలు%ౌ.

%కెన్యా పర్యటనకు ముందు సింగపూర్, ఆస్ట్రేలియా దేశాలకు అధికారుల బృందాలను పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొందరు ఈ రెండు దేశాల పర్యటన జరగకుండా సచివాలయంలో ఫైలును తొక్కిపెట్టి ముందుగా కెన్యా పర్యటనకు వెళ్లినట్టుగా అటవీశాఖ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. సింగపూర్, ఆస్ట్రేలియా పర్యటనలో ఈ అధికారుల పేర్లు లేకపోవడం వల్లే ఈ పర్యటన జరగకుండా ముందుగా ఈ అధికారులు కెన్యా, టాంజానియాలకు వెళ్లారని ఆ శాఖ ఉద్యోగులు విమర్శిస్తున్నారు. అయితే అటవీశాఖ అధికారులతో పాటు ఈ పర్యటనకు దేవాదాయ, రెవెన్యూ, పర్యాటక శాఖ అధికారులను తీసుకెళ్లాలని గతంలో ప్రభుత్వం సూచించినా కనీసం ఈ విషయాన్ని వారు పట్టించుకోలేదని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆ శాఖ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌ల

ఎకో టూరిజం పాలసీ అమలుకు తెలంగాణ అటవీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహారించనుంది. ఈ కార్పొరేషన్ ద్వారానే ఎకో టూరిజం ప్రాజెక్టులను అమలు చేయనున్నారు. ఎకో టూరిజం ప్రాజెక్టుల ఆమోదానికి ఎకో టూరిజం ప్రాజెక్టు స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తారు. ఎకో టూరిజం కేంద్రాల అభివృద్ధికి పిపిపి పద్ధతుల్లో నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ ఆర్), ఇతర నిధులను సమీకరించాలని అటవీశాఖ భావిస్తోంది. మొత్తంగా ఎకో టూరిజం కేంద్రాల నిర్వహణ అనేది పూర్తిస్థాయిలో ప్రభుత్వ పరంగా అటవీశాఖ ద్వారా నిర్వహించకుండా ప్రైవేటు ఏజెన్సీలకు బాధ్యతలు ఇస్తే మరింత పకడ్బందీగా అమలు చేసే అవకాశం ఉందని అధి కారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 12 సర్క్యూట్లలో 40 ఎకో టూరిజం స్పాట్‌లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. అడ్వెంచర్, రిక్రి యేషన్, ఆధ్యాత్మిక, వారసత్వ, సినీ, వెడ్డింగ్, నేచర్ వైల్డ్‌లైఫ్, హెరిటేజ్- కల్చర్ తదితర అంశాల ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి వాటిని ఎకో టూరిజం ప్రదేశాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

# కేదార్ మృతిపై వీడని మిస్టరీ

%తెలుగు సినీ నిర్మాత కేదార్ మృతి మిస్టరీగా మారింది. అది ఇంకా వీడలేదు. దీంతో మృతదేహం ఇంకా దుబాయ్‌లోనే ఉండిపోయింది. ప్రాథమికంగా గుండెపోటుతో మరణించినట్టు భావించిన దుబాయ్ పోలీసులు, ఆ తర్వాత మృతునికి హైదరాబాద్‌లో డ్రగ్స్ కేసుతో సంబంధాలున్నట్టు సమాచారం అందడంతో అనుమానాస్పద మృతిగా పరిగణించి దర్యాప్తు తిరిగి ప్రారంభించినట్టు సమాచారం. దీంతో మూడు రోజులుగా కేదార్ మృతదేహం దుబాయ్‌లోనే ఉండిపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దర్యాప్తు పూర్తయిన తర్వాతనే మృతదేహాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్టు దుబాయ్ పోలీసులు చెప్పినట్టు తెలిసింది.ఇలా ఉండగా ర్యాడిసన్ డ్రగ్ కేసులో నిందితుడిగా ఉన్న కేదార్‌కు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులతో పరిచయాలు ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. తనకు పరిచయం ఉన్న సెలబ్రిటిలతో ఆయన దుబాయ్‌లో స్థిరాస్తి వ్యాపారంలో పెట్టుబడులు పెట్టించడం, అక్కడ ఆస్తులు కొనిపెట్టడంలో కేదార్ మధ్య వర్తిగా వ్యవహరించినట్టు తాజాగా బయటపడింది. ఈ కారణంగా కేదార్ అనుమానాస్పద మృతికి ఈ వ్యాపార లావాదేవీలు ఏమైనా కారణమా? అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అలాగే కేదార్ మృతి చెందిన హోటల్లోనే ఉత్తర తెలంగాణకు చెందిన తాజా మాజీ



ఎమ్మెల్యే ఒకరు ఉన్నట్టు కూడా రూఢీ అయిందని చెబుతున్నారు.ప్రస్తుతం సదరు మాజీ ఎమ్మెల్యే అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. దీంతో కేదార్ ఆకస్మిక మృతిపట్ల అనుమానాలు బలపడుతున్నాయని చెబుతున్నారు.

సినీ ఫైనాన్సర్ ఒకరి ప్రీ వెడ్డింగ్ ఫంక్షన్ కోసం దుబాయ్ వెళ్లిన కేదార్ ఆదివారం భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించినట్టు కూడా చెబుతున్నారు. అలాగే అక్కడ సోమవారం రాత్రి జరిగిన సినీరంగ ప్రముఖుని విందుకు హాజరైన మంగళవారం తెల్లవారుజామున హోటల్ గదికి చేరుకున్నట్టు చెబుతున్నారు. ఆ తర్వాత నిద్రలోనే కేదార్ విగతజీవిగా అనుమానాస్పదంలో మృతి చెందినట్టు చెబుతున్నారు. దుబాయ్‌లోనే కేదార్ మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి, ఆ రిపోర్టు వచ్చాకే దానిని హైదరాబాద్‌కు పంపిస్తామని అక్కడి పోలీసులు చెబుతున్నట్టు తెలిసింది. పోస్టుమార్టం రిపోర్టు రావడానికి కొన్ని రోజులు పడుతుందని అప్పటి వరకు అప్పగించేది లేదని దుబాయ్ పోలీసులు చెప్పినట్టుగా తెలిసింది.

'కేదార్' దోస్తుల్లో గుబులు..!?

కేదార్ ద్వారా దుబాయ్‌లో పలువురు తెలుగు సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు వందల కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. వీరికి కేదార్ బినామీగా వ్యవహరిస్తూ వ్యాపారాలు నిర్వహించినట్టు తెలిసింది. కేదార్ ఆకస్మిక మృతితో తమ డబ్బులు పోయినట్టేనన్న భయం పట్టుకున్నట్టు తెలిసింది. తమ డబ్బు ఎక్కడ పెట్టుబడిగా పెట్టాడనేది వీరికి పూర్తి సమాచారం లేకపోవడంతో సినీ, రాజకీయ ప్రముఖులు తమ పెట్టుబడుల గురించి బయటకి చెప్పుకోలేక టెన్షన్ పడుతున్నట్టు మరొక సమాచారం. ఏది ఏమైనా కేదార్ మృతి మిస్టరీగా మారింది. పైగా దీనికి రాజకీయరంగు పులుముకోవడంతో మున్ముందు ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఫి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘుం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఫి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలల

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..


విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక- సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# బుగ్గ సేంద్రియ పాలు..!



చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు. సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు. సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో-4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో-4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/-ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/-ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కూడా ఉత్పత్తి చేసాడు. ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డ్కెరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి. వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశు వులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్ధతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /- లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/- లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్శముగా మరి కొందరు అదే ల్కెన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్శంగా నిలిచాడు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

## ఈ 5 నగరాలను ఓసారి లుక్కేయండి..

# వీలైతే వెళ్లి చూడండి..!













ఎప్పుడూ చూసే పర్యాటక ప్రదేశాలు కాకుండా ఈసారి ప్రపంచంలోని కొన్ని అద్భుతమైన నగరాల గురించి తెలుసుకుందాం. అవెలా ఉంటాయి. వాటి ప్రత్యేకలతేంటి చూద్దాం.

ప్రపంచంలో ఎన్నో అందమైన నగరాలు ఉన్నాయి. నిత్యం వివిధ దేశాల నుండి పర్యాటకులను రారమ్మని ఆహ్వానిస్తుంటాయి. దీంతో చాలా మంది ట్రావెలర్లు ఆయా ప్రదేశాలకు వెళ్లి అక్కడి అనుభూతులను మనసారా ఆస్వాదిస్తారు. అలాంటి నగరాల్లో కొన్ని చాలా ప్రత్యేకమైనవి కూడా ఉంటాయి. అందులో ఈ 5 నగరాలు సైతం ప్రపంచ టూరిస్టుల మనసు గెలుచుకున్నాయి. కొద్ది రోజులు అక్కడ ఉండి స్థానిక సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకొని వారు ప్రత్యేక అనుభూతికి గురయ్యారు. మీరు కూడా అలాంటి ప్రత్యేకమైన నగరాలేవో.. అక్కడున్న విశేషాలేంటో తెలుసుకోవాలనుకుంటే ఈ సమాచారం మీకోం. (%ాష్ట్రశీశీ జతీవసఱ: ఖఅంజూశ్రీఖంష్ట్ర)

%సరాజేవో, బోస్నియా..

సరాజేవో, బోస్నియా.. బోస్నియాలోని సరాజేవో ప్రపంచంలోని అందమైన నగరాల్లో ఒకటి. నగరం చుట్టూ ప్రకృతి దృశ్యాలు కనువిందు చేస్తాయి. అలాగే ఈ నగరంలో గత కాలానికి చెందిన చేదు జ్ఞాపకాలు కూడా కనిపిస్తుంటాయి. అయితే, ఇప్పుడు ఈ సరాజేవో భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారు. అక్కడ చర్చిలు, మసీదులు, ప్రార్థనా మందిరాలు దాదాపు ఒకదాని పక్కన మరొకటి కనిపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అందుకే ఈ నగరాన్ని "యూరోపియన్ జెరూసలేం" అని పిలుస్తారు.

ఏథెన్స్, గ్రీస్..

ప్రపంచంలోని అతి పురాతన నగరాల్లో ఒకటి గ్రీస్‌లోని ఏథెన్స్. ఇదో అద్భుతమైన, చారిత్రకమైన నగరం. ఇప్పటికీ అక్కడ అనేక చారిత్రక అవశేషాలు కనిపిస్తుండటం విశేషం. అలాగే అక్కడి పార్క్‌లు, బీచ్‌లు, అద్భుతమైన నిర్మాణాలు, సుందరమైన ప్రదేశాలు పర్యాటకులను మైమరపిస్తుంటాయి. రెండు దశాబ్దాలుగా అక్కడి మౌలిక సదుపాయాలు కూడా మెరుగుపడటంతో టూరిజం రంగంలోనూ మంచి గుర్తింపు సాధించింది. దీంతో ఈ చారిత్రక నగరాన్ని ఒక్కసారైనా చూసితీరాల్సిందే.

బాన్స్కో, బల్గేరియా..

బల్గేరియాలోని బాన్స్కో అనే నగరం అత్యంత అందమైనదని చెప్పొచ్చు. ఇది పిరిన్ నేషనల్ పార్క్‌లో భాగమైన పిరిన్ హిమాలయ పర్వతాల దిగువన ఉండే అద్భుతమైన పర్యాటక ప్రదేశం. ఇక్కడ ఉండే టోడోర్కా శిఖరం అనేక కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు మంచు అందాల్లో తడిసిముద్దవుతారు. స్కీయింగ్, స్నోబోర్డ్ వంటి సాహస క్రీడలు ఆస్వాదించేవారికి ఇదో స్వర్గధామం అని చెప్పొచ్చు. అలాగే పిరిన్ నేషనల్ పార్క్‌లోని క్రాగీ ఆల్పైన్ చెట్ల అందాలు, సమీపంలో అండే హిమనీ సరస్సులు, ఎత్తైన పర్వత శిఖరాలు ఎవరికైనా తప్పక నచ్చుతాయి.

టోక్యో, జపాన్..

జపాన్‌లోని టోక్యో ప్రపంచంలోనే అద్భుతమైన ఎలక్ట్రానిక్ సిటీ అని చెప్పొచ్చు. అక్కడ రాత్రివేళ ఏ మూలకెళ్లినా కళ్లు జిగేల్ మనే విద్యుద్దీపాల అందాలే కనువిందు చేస్తాయి. ముఖ్యంగా టోక్యోలో చూడాల్సిన వాటిల్లో స్కై ట్రీ, షిబుయా క్రాసింగ్, సకురా ట్రీ లైన్డ్ స్ట్రీట్స్ తప్పక ఉంటాయి. అలాగే అక్కడి అందమైన పార్కులు, ఆలయాలు, సంస్కృతి సంప్రదాయాలు కూడా తప్పక ఆస్వాదించాల్సినవే. అలాగే ముందుగా చెప్పినట్లు ఈ నగరంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ ప్రొడక్ట్స్‌కైనా దొరుకుతాయి.

మెర్‌జౌగా, మొరాక్కో..

మొరాక్కోలోని మెర్‌జౌగా అనేది అద్భుతమైన ఎడారి ప్రాంతం. ఇక్కడికి చాలా మంది పర్యాటకులు వచ్చి సేద తీరుతుంటారు. ఇది సహారా ఎడారికి ప్రధాన ద్వారం అని కూడా చెప్పొచ్చు. అలాగే ఇక్కడ తప్పక సందర్శించాల్సిన వాటిల్లో ఎర్గ్ చెబ్బీ ప్రధానమైన ఎడారి ప్రాంతం. అక్కడ పర్యాటకులు వివిధ రకాల కార్యకాలపాలను ఆస్వాదిస్తారు. సాండ్ డ్యూన్స్‌లో ట్రెక్కింగ్, క్యాంపింగ్, హైకింగ్, సఫారీ రైడ్లు ఆస్వాదిస్తుంటారు. దీంతో ఇది కేవలం అందమైన ప్రదేశంగానే కాకుండా మంచి సాహసయాత్రగానూ మిగిలిపోతుంది.

## హాలీ డే ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా?

# వీసా లేకుండానే ఈ దేశాలు చుట్టేయండి

హాలీ డేస్ అనగానే చాలామంది టూర్స్ ప్లాన్ చేస్తుంటారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి సరదాగా హాలీ డే ట్రిప్ వేస్తుంటారు. ఒక్కో ఏడాది ఒక్కో ప్రాంతానికి వెళ్తూ ఎంజాయ్ చేస్తుంటారు.

కొంతమందికి అయితే భారత్‌తో పాటు విదేశాల్లోని ప్రాంతాలను కూడా తిరిగి రావాలని కొంతమందికి కోరిక ఉంటుంది. కానీ విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు, వీసా కావాలి.. దీనికి చాలా తతంగం ఉంటుందనే ఆలోచనతో చాలామంది వెనక్కి తగ్గుతుంటారు. చూసిన ప్లేస్‌లు అయినా సరే మళ్లీ మళ్లీ వెళ్లొస్తుంటారు. కానీ వీసాతో పని లేకుండా స్వేచ్ఛగా తిరిగి రావడానికి కొన్ని దేశాలు భారతీయులను ఆహ్వానిస్తున్నాయని తెలుసా! మన వాళ్లకు ఆయా దేశాలే ఈ వీసాలు, వీసా ఆన్ అరైవల్ ఏర్పాటు చేస్తున్నాయి. మరి ఆ దేశాలేంటో ఒకసారి చూద్దామా..

**మాల్దీవులు**

హాలీ డేస్‌లో రిలాక్సేషన్‌కు మాల్దీవులు చక్కటి ప్లేస్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా హనీమూన్‌కు వెళ్లే కొత్త జంటలకు ఇది చాలా ఫేమస్. టూరిస్టులు చూసేందుకు, ఎంజాయ్ చేసేందుకు ఇక్కడ చాలా ప్రదేశాలు ఉంటాయి. ఎన్నో అడ్వెంచరస్ గేమ్స్ కూడా ఆడేందుకు అవకాశం ఉంటుంది. అందుకే కాస్త ఖర్చయినా సరే చాలామంది మాల్దీవులను ప్రిఫర్ చేస్తుంటారు. అయితే మాల్దీవులకు వెళ్లాలంటే వీసా ఉండాలని చాలామంది అనుకుంటుంటారు. కానీ అక్కర్లేదు. భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వం వీసా ఆన్ అరైవల్ సమకూరుస్తోంది. ఈ విధానం ప్రకారం ఎలాంటి ఛార్జీలు లేకుండానే వీసాలను పొందవచ్చు. 30 రోజుల నుంచి 90 రోజుల కాలపరిమితితో ఈ వీసా పొందవచ్చు.

**బ్యాంకాక్ ( థాయిలాండ్ )**

వెకేషన్ అనగానే చాలామంది నోట వినిపించే పేరు థాయిలాండ్. కుర్రకారు నుంచి పెద్దవాళ్ల దాకా ఒక్కసారైనా బ్యాంకాక్ వెళ్లి ఎంజాయ్ చేసి రావాలని అనుకుంటుంటారు. థాయిలాండ్‌లో ఒక్క బ్యాంకాక్ మాత్రమే కాదు.. క్రిబి, పుకెట్, ఫిఫి దీవులు కూడా పర్యాటకులను విపరీతంగా ఆకర్షిస్తుంటాయి. ఇక్కడికి హాలీ డే ట్రిప్ వెళ్లాలని అనుకుంటే ఎలాంటి వీసా అక్కర్లేదు. థాయిలాండ్ వెళ్లిన తర్వాత కేవలం 35 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా తీసుకోవచ్చు. ఈ వీసాతో 15 రోజుల పాటు థాయిలాండ్‌లోని అన్ని దీవులు తిరిగేసి రావొచ్చు.

**ఇండోనేసియా**

అందమైన బీచ్‌లకు, నోరూరించే వంటకాలకు ఇండోనేసియా ఫేమస్ అని చెప్పొచ్చు. ఇక్కడి సముద్ర తీరంలో సేద తీరేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి వెళ్లాలంటే కూడా ముందుగా వీసా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇండోనేసియా వెళ్లిన తర్వాత దాదాపు 30 అమెరికన్ డాలర్లు చెల్లించి టూరిస్ట్ వీసా పొందవచ్చు. దీని కాలపరిమితి రెండు నెలలు ఉంటుంది.

**కాంబోడియా**

ప్రకృతి ప్రేమికులకు కాంబోడియా వీనుల విందును కలిగిస్తుంది. ఇక్కడ అడవులు, చెట్లతో పాటు పురాతన బౌద్ధ ఆలయాలు, కోటలు, బురుజులు విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడికి వెళ్లాలని అనుకుంటే ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఈ– వీసా పొందవచ్చు. లేదా కాంబోడియా వెళ్లిన తర్వాత 30 రోజుల గడువుతో వీసా తీసుకోవచ్చు.

**శ్రీలంక**

భారత్‌కు దక్షిణ దిక్కున ఉన్న శ్రీలంక ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి విభిన్న వృక్ష జాతులు, దట్టమైన అడవులు, బీచ్‌లు ఈ ప్రాంతానికి పేరు తీసుకొస్తున్నాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్ పద్ధతిలో శ్రీలంకకు అనుమతిస్తారు. ఆన్‌లైన్‌లో దాదాపు 30 డాలర్లు చెల్లించడం ద్వారా ఈ వీసాను పొంది.. నెల రోజుల పాటు శ్రీలంకలో తిరిగి రావొచ్చు.

**నేపాల్**

హిమాలయాలలో ఉన్న నేపాల్ ప్రకృతి అందాలకు నెలవు. ఇక్కడి లేక్ టేబుల్ ల్యాండ్ పర్యాటకుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఈ దేశానికి వెళ్లాలంటే పాస్‌పోర్టు కూడా అవసరం లేదు. ఏదైనా గుర్తింపు పత్రం చూపిస్తే సరిపోతుంది. భారతీయులకు ఎలాంటి షరతులు విధించరు.

**భూటాన్**

ఈ దేశం సంప్రదాయాలకు పెద్దపీట వేస్తుంది. కలుషితం కాని ప్రకృతి సౌందర్యాన్ని ఇక్కడ చూడవచ్చు. ఇక్కడి కట్టు, బొట్టు అన్నీ ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. ఇక్కడకు వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. గడువు కూడా లేదు.

**మారిషస్**



వాటర్‌ఫాల్స్, దట్టమైన అడవులు, బ్ల్యూ బే మెరీనా పార్క్, పీటర్ బోత్ కొండలు, నేచుర్ పార్క్ చూడదగిన ప్రదేశాలు. ఈ దేశంలో వీసా లేకుండా 90 రోజులు ఉండవచ్చు.

**వియత్నాం**

చారిత్రక ప్రదేశాలు, ఆలయాలు అంటే ఆసక్తి ఉన్నవాళ్లు వెళ్లేందుకు వియత్నాం చక్కటి ప్రదేశం. భారత్ నుంచి వచ్చే టూరిస్టుల కోసం ఇక్కడే తక్కువ ధరలో వీసాలను అందిస్తున్నారు. 30 రోజుల నుంచి 90 రోజుల వరకు బస చేసేందుకు వీలుగా ఇక్కడ వీసాలు పొందవచ్చు. దీనికోసం దాదాపు రూ.7800 చెల్లించాల్సి ఉంటుంది.

ఇవే కాదు ఇంకా చాలా దేశాలు వీసాలు లేకుండా భారతీయులను తమ దేశానికి ఆహ్వానిస్తున్నాయి. ఆయా దేశాలకు వెళ్లిన తర్వాత వీసాలు పొందే ఛాన్స్ ఇస్తున్నాయి. ఆ జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

# జాయ సేనాపతి చారిత్రక కాల్పనిక నవల

కొండయ బృందంతో కలిసి నాటకాలు వేస్తున్న జాయప.. ఒకనాడు కాకతీయ ఆస్థాన నర్తకి నీలాంబ దగ్గర తేలాడు. ఆమె ఆధ్వర్యంలో జరిగే నాట్యోత్సవం కోసం రాచనగరులో అడుగుపెట్టాడు. తమ రాజ్యంపై దాడిచేసి.. తనతండ్రిని ఓడించిన గణపతి దేవుణ్ని తొలిసారి చూడబోతున్నాడు. దాంతో చాలా ఉద్వేగంగా ఉన్నాడు ఆ ద్వీప రాకుమారుడు.

గణపతిదేవుని ప్రవేశంతో భట్రాజులు బృందగానం ప్రారంభించారు

“ఓం శ్రీ శ్రీ నమఃశివాయ.. నమఃరుద్రాయ
సకల గుణాలంకార.. పరనారీదూర
అనుమకొండ పురేశ్వరా సోమలదేవీ నిజేశ్వరా
దోర్బలభీమా రణరంగ రామా
వితరణకర్ణా శౌర్య సౌవర్ణా
పరహితాంజనేయా శౌచగాంగేయా
సత్యరత్నాకరా దుష్ట జనభీకరా
స్వామిద్రోహరగండ శ్రీశ్రీ కాకతి
వంశాబ్ధి కులచంద్రమా
శ్రీశ్రీశ్రీ రాయగజకేసరి బిరుదాంకి
శ్రీశ్రీశ్రీ గణపతిదేవ మహారాజులుంగారు
వేం చేయుచున్నారోహో! వేం చేయుచున్నారోహో..
వేం చేయుచున్నారోహో! వేం చేయుచున్నారోహో..”

భట్రాజుల స్తోత్రపాఠాలకుతోడు రుంజలు, బూరలు,
తప్పెట్ల సంగీతహోరు ఆ ప్రాంగణమంతా ప్రతిధ్వనిస్తుండగా, అందరూ విభ్రాంతిగా రెప్పవెయ్యకుండా చూస్తుండగా.. మహా మండలేశ్వరుడు, కాకతీయచక్రవర్తి శ్రీశ్రీశ్రీ గణపతిదేవుడు హుందాగా నడచివచ్చి, తన సింహాసనం వద్ద నిలబడ్డాడు. వెంటవచ్చిన లెంకలు వెనక్కి వెళ్లారు. ఆ హోరు తగ్గాక ఆయన చేతులు జోడించి సభకు నమస్కరించాడు. అప్పుడు ఆయన వంక చూడటం అందరికీ ఎంతో ఉత్తేజంగా, కన్నుల పండువగా ఉంది. తిరుచూర్ణపు అంచున్న వెండిరంగు పట్టుపంచె కట్టి.. పైన బంగారు, ఎరుపు కలనేత కంచుకం ధరించి, వజ్ర వైడూర్యాలు పొదిగిన హారం, పొడుగైన ముత్యాలదండ ఎదపై కదలాడుతుండగా.. నడుముకు ఉత్తరీయం చుట్టి, దానిలో వజ్రాలపిడిగల చురకత్తి దోపాడు. ముఖాన విభూతిరేఖలపై నిలువు ఎర్రెర్రని బొట్టు. తలపై బంగారు రంగు తలపాగా.. నిండైన కోరమీసం. స్థిరపడిన యవ్వనంతో తుళ్లిపడుతున్న ఉత్కృష్టరూపం. రాజ్యభారం ఏమాత్రం కష్టం అనిపించనట్లుగా విశాలమైన నవ్వు.. ఆరడుగుల ఆజానుబాహువై.. స్థితప్రజ్ఞునిలా గోచరిస్తున్నాడు. ఎవరినైనా తనవైపు తిప్పుకోగల బలమైన వ్యక్తిత్వం.. శారీరక దృఢత్వంతో కలగలిసిన మానసిక పటుత్వం.. ముఖంలో తేజరిల్లుతుండగా, అన్నివైపులా తల తిప్పుతూ అందరినీ మధురస్మితంతో పలకరిస్తున్నట్లు చూస్తున్నాడు. ‘భలే ఉన్నాడే! తెలివైన పరాక్రమశీలి కావచ్చు.. నాకు నచ్చాడు!!’.. జాయప పెదాలు అస్పష్టంగా కదలాడాయి. గణపతిదేవుణ్ని చూస్తూ కనురెప్పలు కదలిక మరిచాయి. ప్రాంగణ ఉత్తరభాగంలో ఉన్నతవేదిక. దానిపై సమున్నతంగానున్న వజ్ర వైడూర్య ఖచిత బంగారు సింహాసనంపై ఆయన ఉపవిష్టుడయ్యేవరకూ.. ప్రాంగణంలోని పెద్దలంతా నిలబడి చేతులుజోడించి, వినయంగా వంగి ఉన్నారు. ఆయన కూర్చుని చిరునవ్వుతో సైగ చేశాక.. అందరూ కూర్చున్నారు.

ఇది రాచరికపు సంప్రదాయం.

అది సాయంకాల సాంస్కృతిక కార్యకలాపం కాబట్టి కనీసపు రాచమర్యాదలు నిర్వహించారు. అదే ఉదయపు చక్రవర్తుల ప్రధాన సభా సమావేశమైతే పూర్తిస్థాయి రాచరికపు పద్ధతులు ఉంటాయి. ఇవి శివరాత్రి పర్వదిన సంరంభాలు కాబట్టి చక్రవర్తి కొంచెం విశ్రాంతిగా కనిపిస్తున్నారు. ఆయన మంత్రులు, ప్రధానులు, నియోగాధిపతులు.. తదితర అధికారవర్గాలు సాధారణ దుస్తులలో వచ్చి, విశ్రాంతిగా కూర్చుని.. తీరుబడిగా అందరితో ముచ్చట్లు చెబుతున్నారు. నగరులో ఉన్నవారు, రాచకార్యాలులేని ముఖ్యులు, కుటుంబాలతో తరలివచ్చారు. సాధారణ ప్రేక్షకుల్లో ఎక్కువగా రాచనగరు ఉద్యోగులు, వారి కుటుంబాలు ఉన్నాయి. ప్రాంగణం ఎక్కువగా కవులు, సాహితీవేత్తలు, స్థపతులు, శిల్పాచార్యులు, విద్యాప్రకాశకులు, నాట్యాచార్యులు, గాయకులతో కళా సాహితీ సమరాంగణంలా భాసిస్తున్నది.

చక్రవర్తి పట్టమహిషితో హాజరుకావడం.. ప్రధాన సభా సమావేశాలతో పోల్చితే తక్కువమంది ఉండటంతో అందరికీ చక్రవర్తి దంపతులను దగ్గరగా చూడటం ఉత్తేజంగా ఉంది. చక్రవర్తి కూడా అందరితో పరిహాసయుక్తంగా, కళాభిజ్ఞతతో మాట్లాడుతుండటం ఆ సాయంవేళ మరింత శోభాయమానంగా ఉన్నది. అక్కడ కొంచెం హడావుడిగా ఉన్నది.. కార్యక్రమ నిర్వాహకుడైన గుండయామాత్యులు మాత్రమే. ఆయన సైగ చేయగా రూకలసంచులు ఉంచిన బంగారు తళియ పట్టుకున్న అడపంధారి.. సింహాసనం పక్కకు వచ్చి వినయంగా నిలబడింది. చక్రవర్తి చూశాడు. నవ్వి..

“ఊ.. గుండయామాత్యులు అన్నీ సిద్ధం చేసినట్లున్నారు. కాస్త విశ్రాంతిగా మీ ఆసనంలో ఆసీనులుకండి!” అన్నాడు హాస్యస్ఫోరకంగా.

“నీలాంబ కంటే ఆయనే నాట్యం చేసేలా ఉన్నాడు ప్రభూ..” అల్లరిగా అన్నాడొక మంత్రి పుంగవుడు.

చక్రవర్తితోపాటు ప్రాంగణమంతా నవ్వులతో పరిమళించింది. గుండయామాత్యుడు నగుమోము తెచ్చిపెట్టుకుని రాజాజ్ఞను గౌరవించినట్లు ఆసనంలో కూర్చుని తిరిగి లేచాడు.

“నిజానికి వారు నాట్యగురువులు. నిర్వహణాధికారం ఇచ్చి వారి నాట్యకౌశలాన్ని మనం కోల్పోయామేమో..” అన్నాడు చక్రవర్తి. మళ్లా మందిరమంతా చిరునవ్వులు. జాయప ఆలోచన తిరిగి అక్కలవైపు మళ్లింది. చూపు అంతఃపుర ప్రాంగణ ద్వారంపైనే ఉన్నది. అప్పుడే అంతఃపుర ద్వారాలు తెరచుకున్నాయి. పట్టపురాణి శ్రీమతి సోమలదేవి అంతఃపుర అధికార మర్యాదలతో, దాసదాసీ పరివారంతో మరోసారి మందిరంలోకి వచ్చింది. ఈసారి ఆమె చేతిలో జ్యేష్ఠపుత్రిక గణపాంబ.

ఉద్విగ్నంగా లేచి వచ్చిన అంతఃపుర స్త్రీలను రెప్పవెయ్యకుండా చూశాడు జాయప. అక్కలు కనిపిస్తే.. వాళ్లను బంధవిముక్తులను చెయ్యమని మోకాళ్లపై వంగి చక్రవర్తిని ప్రార్థించాలని భావించాడు. ప్చ్.. నిరాశే ఎదురయ్యింది. అక్కలు అక్కడ కనిపించలేదు.

పరివారం ఆసనాల వద్ద ఆగిపోగా, సోమలదేవి చక్రవర్తి వద్దకు వచ్చి పక్కనున్న ఉచితాసనంలో కూర్చున్నది. తండ్రిని చూసిన చిన్నారి గణపాంబ తండ్రి వైపు దూకుతున్నది. ఆయన మరింత పుత్రికోత్సాహంతో కూతుర్ని అందుకుని ఒడిలో అదుముకున్నాడు.

జాయప గణపతిదేవుణ్ని, సోమలదేవిని జంటగా చూసి చాలా ఆశ్చర్యపోయాడు. రాజు, రాణి అంటే తన తల్లిదండ్రుల వయసులో ఉంటారని అతని అవ్యక్త అభిప్రాయం. కానీ, కాకతీయ చక్రవర్తి, ఆయన పట్టమహిషి పూర్తిగా చిన్నవాళ్లు. చక్రవర్తి తన బాబాయి కంటే చిన్నవాడు. బహుశా నాగంభట్టు, త్రిపుర వయసు ఉండొచ్చు. సోమలదేవి తన అక్కలకంటే ఎక్కువే పెద్దది. పెద్దక్క నీలాంబ కంటే చిన్నది కావచ్చు. అప్పుడే మరో ఆలోచన కూడా జాయప బుర్రలో మెరిసింది. గణపతిదేవుడు తనకు బావ కాగల వయసు వాడే. ఇలాంటి చక్రవర్తి తన అక్కలను వివాహమాడితే?! అక్కలు కూడా మహారాజు కుమార్తెలే కదా!? తప్పేముంది!! పైగా గణపతిదేవుడు అందగాడు. సోమలదేవి అందవిహీనం కాదుగానీ, మరీ మగరాయుడు. తన అక్కలు అందాల రత్నాలు.. వజ్రాల మెరుపు తీగెలు. బావుంది బావుంది!! ఈ ఆలోచన మనసంతా తేనెలూరించింది.

వెనకనుంచి నీలాంబ అతని వీపుపై తట్టింది.

“ఏమిటి జాయపా.. నవ్వుకుంటున్నావ్?” అన్నది.

అప్పుడొచ్చాడు ఇహ లోకంలోకి. మరోసారి కళాకారులను అందరినీ హెచ్చరించింది నీలాంబ.

అక్కలు కనిపిస్తే..
వాళ్లను బంధవిముక్తులను
చెయ్యమని మోకాళ్లపై వంగి
చక్రవర్తిని ప్రార్థించాలని భావించాడు. ప్చ్.. నిరాశే ఎదురయ్యింది.

గుండయామాత్యుడు లేచి..

“శివరాత్రి పర్వదిన ఉత్సవాల్లో భాగంగా కాకతీయ ఆస్థాననర్తకి నీలాంబ బృందం ఈరోజు ప్రదర్శించే నృత్య కార్యక్రమం ‘ప్రహ్లాద విజయం’ ప్రారంభించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా మహామండలేశ్వరులవారిని కోరుతున్నాను..” అన్నాడు చేతులు జోడించి వినయంగా.



ఆయన నవ్వుతూ..

“ఊ.. శుభం.. ప్రారంభించండి!” అన్నాడు.

అందరూ చప్పట్లు కొడుతుండగా.. నీలాంబ వయ్యారంగా కదిలి తాంబూలపళ్లెరంతో పరిచారిక వెంటరాగా, వెళ్లి చక్రవర్తి ముందు వినయంగా ఇంచుక ఒయ్యారంగా తాంబూలం తీసి ఆయన చేతికి ఇచ్చింది. పన్నీరుకోర పైకెత్తి ఆయన పైనా, సోమలదేవి పైనా పన్నీరు చిలుకరించింది. చిన్నారి గణపాంబపై మరింత చిలుకరించింది. ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. సంప్రదాయాన్ని గౌరవిస్తున్నట్లు ఇద్దరూ చిరునవ్వు నవ్వారు.

“నీలాంబా.. శివరాత్రి శుభాకాంక్షలు! రాజ్య ప్రజలంతా శివరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా జరుపుకొంటున్నారు. మరి రాచనగరులో మేము కూడా ఉత్సవాలు జరుపుకోవాలి కదా. మీ నాట్యమే మా ఉత్సవం.. ప్రారంభించండి!” అన్నాడు గణపతిదేవుడు.

ఆమె మరోమారు చక్రవర్తి దంపతులకు నమస్కరించి దిగి వస్తూ.. ఆమెవైపే చూస్తూ గుటకలు మింగుతున్న కవి గాయక సాహితీమూర్తులకు నమస్కరిస్తూ.. వారి ఆశీర్వాదాలు, కామప్రకంపనలు అందుకుంటూ.. నాట్యమండపానికి చేరింది. అనంతరం వాద్యఘటిక మోగింది. అప్పుడే సమయాన్ని తెలిపే ఝాముల ఘటిక కూడా సమాంతరంగా మోగింది. చక్రవర్తి తృప్తిగా తలపంకించాడు. నిర్దేశించిన సమయానికి కార్యకలాపం ప్రారంభమవడంతో గుండయామాత్యుడు, సోమలదేవి హాయిగా నిట్టూర్పు వదిలారు. రంగస్థలంపై మృదంగధ్వని.. దానితో నట్టువాంగ చిడుతలధ్వని కలిసి మనోహరంగా ప్రారంభం కావడంతో ప్రేక్షకులంతా రంగస్థలంపై దృష్టి నిలిపారు. లోపల రంగదేవతా పూజనం చేశారు నీలాంబ బృందం.

‘శుక్లాంబర ధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోప శాంతయే..
ఆంగికం భువనం యస్య వాచకం సర్వ వ్మాయం!
ఆహార్యం చంద్ర తారాది తం వందే సాత్వికం శివం!!’

రంగదేవతా పూజనం అయ్యాక తెర తొలగింది. మృదంగ దరువుతో రాగరంజితంగా ప్రారంభమైంది ప్రదర్శన. నీలాంబ గొప్పనర్తకి. తన కార్యకలాపాలన్నీ రాజనగరులో.. ముఖ్యంగా చక్రవర్తి సమక్షంలో ఉంటాయి. కాబట్టి అత్యుత్తమ స్థాయి కళాకారులనే ఆమె తన బృందంలోకి ఆహ్వానిస్తుంది. వారికి ప్రఖ్యాతులైన గురువులతో నిరంతరం నాట్యాభ్యాసం నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఆమె దాదాపు పది నాట్య ప్రదర్శన అంశాలను సిద్ధం చేసుకుని ఉన్నది. హఠాత్తుగా ఒక నటుడు అదృశ్యం కావడం కంగారుపెట్టినా.. అనుకోకుండా జాయప లభించడం ఆమె బృందానికి అదనపు బలం.. అదనపు ఆకర్షణ కూడా!

ప్రహ్లాదుడుగా జాయప! పూర్తి ఆహార్యంతో ఉన్న జాయప నిజమైన ప్రహ్లాదుడిలా కళ్లు తిప్పుకోలేనంత అద్భుతంగా గోచరించాడు నీలాంబకు, తోటి నర్తకీ బృందానికి. అతని ముఖంలో అక్కలు కనిపించలేదన్న విషాదవీచికలు.. కనిపించీ కనిపించని ఏదో అసంతృప్తి! తప్పక వస్తారేమోనన్న ఆశ కలిగిస్తున్న సన్నని వెలుగు.. కలగలిసిన సహజ చాతుర్యంతో అందరినీ తనవైపు తిప్పుకొంటున్నాడు జాయప.

నాటకం సనకసనందనాది మునుల విష్ణుమూర్తి ప్రార్థనతో ప్రారంభమై.. రెండవ అంకం తెర తొలగగానే ప్రవేశించాడు ప్రహ్లాదుడు.. జాయప!!

“నారాయణ మంత్రం..
శ్రీమన్నారాయణ భజనం”..

నాట్యమండపమంతా దిగ్భ్రమతో మూగబోయింది..

ప్రహ్లాదుడు అనేవాడు ఇలాగే ఉంటాడేమో!? ఆ మహాభక్తుడే నిజంగా కాకతీయ నాట్యమందిరానికి వచ్చాడేమో!? ఆ ముఖంలో భక్తిభావం.. తన తండ్రిలోని రాక్షసత్వం తెలిసినప్పటి బాధ.. కలగలిసిన ముఖంతో ఆ పసివాడు.. రక్షించాల్సిందిగా నారాయణున్నే చూస్తున్నట్లు తనవైపే చూడటం.. గణపతిదేవుడు గుర్తించాడు.

# నీకు నీర లేవరా..

పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది. మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.

ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. “రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి” అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. “ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!” అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా ‘అక్కా!’ అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి “రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!” అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. “అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!” అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం..

‘స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు’ అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటే ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. ‘రోజారాణి, నైన్త్ ఏ’ అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. ‘అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!’ అనుకున్నారట. గాంధీ గురించి నేను చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. ‘ఇదేనా నువ్వు నేర్చుకున్నది?’ అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది. నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని ‘ఝాన్సీ లక్ష్మీబాయి’ గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో ‘కలిపి కొట్టరా కావేటి రంగా!’ అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. “ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!” అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. “మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిన్రు గద సార్!” అన్నాను. “నీ ఖర్మ!” అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. ‘ఎహె! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!’ అన్నదట. “ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!” అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. ‘స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!’ సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.



# దెబ్బకు దెబ్బ



మొగులుమీది పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గౌనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.

పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెద్దామని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. “తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు” అంట జెప్పిండు. “అట్లనే!” అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కోని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. “అగో! గిది ముప్పావు కిలోనే ఉంది” అనంగనే, “మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది” అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కోని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

సత్యమేవ జయతే



# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 88,290.00 | 88,190.00460 |
| ముంబయి | 87,970.00 | 87,770.00 |
| న్యూఢిల్లీ | 88,155.00 | 88,135.00 |



# వ్యాపారం

## బ్యాంక్ రూల్స్ మారాయి.. ఇవి తెలుసుకోకపోతే ఇబ్బందులు తప్పవు..



ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రముఖమైన పంజాబ్ నేషనల్ బ్యాంకు కొత్త రూల్స్ తీసుకొచ్చింది. లాకర్ అగ్రిమెంట్ కు సంబంధించి మార్పులు చేసింది. లాకర్ కలిగిన ఖాతాదారులు తమ పీఎన్బీ బ్రాంచ్ కు వచ్చి కొత్త నిబంధనలు తెలుసుకోవాలని సూచించింది.

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రముఖమైన పంజాబ్ నేషనల్ బ్యాంకు కొత్త రూల్స్ తీసుకొచ్చింది. లాకర్ అగ్రిమెంట్ కు సంబంధించి మార్పులు చేసింది. లాకర్ కలిగిన ఖాతాదారులు తమ పీఎన్బీ బ్రాంచ్ కు వచ్చి కొత్త నిబంధనలు తెలుసుకోవాలని సూచించింది. ఈ మేరకు బ్యాంకు అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. 'పంజాబ్ నేషనల్ బ్యాంక్ కస్టమర్ హక్కులను తెలుపుతూ రివైజ్డ్/సప్లిమెంటరీ లాకర్ ఒప్పందాన్ని జారీ చేసింది. బ్యాంక్ నుంచి లాకర్ సౌకర్యాలను పొందుతున్న కస్టమర్‌లు తమ లాకర్ హోల్డింగ్ బ్రాంచ్‌ను సంప్రదించి, వర్తించే విధంగా సవరించిన/సప్లిమెంటరీ లాకర్ ఒప్పందాన్ని సరిచూసుకోవాల్సిందిగా కోరుతున్నాం' అని పేర్కొంది.

లాకర్లకు పెరుగుతున్న డిమాండ్..

దేశ వ్యాప్తంగా బ్యాంకు లాకర్లకు డిమాండ్ పెరుగుతోంది. తమ విలువైన వస్తువులు, నగలు, ఆభరణాలు ఇంట్లో ఉండటం కన్నా బ్యాంకు లాకర్లైతేనే సురక్షితమని వినియోగదారులు భావిస్తున్నారు. ఇంట్లో ఉంచితే దొంగల భయం, ఇంట్లో ఉంచి ఎటైనా టూర్ వెళ్లాలన్నా భయపడాల్సిన పరిస్థితి ఉంటోంది. దీంతో అందరూ బ్యాంకు లాకర్లే సేఫ్ అని అటువైపు మొగ్గుచూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే పంజాబ్ నేషనల్ బ్యాంకు తమ వినియోగదారులతో అగ్రిమెంట్ ను సవరించింది. దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

వినియోగదారులు ఏం చేయాలంటే..

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో లాకర్ సౌకర్యాన్ని పొందే కస్టమర్‌లు తప్పనిసరిగా రివైజ్డ్ చేసిన లేదా అనుబంధ ఒప్పందంపై సంతకం చేయడానికి బ్యాంక్‌కి వెళ్లాలి. తగిన స్టాంప్ పేపర్ తప్ప, ఇతర పత్రాలు అవసరం లేదు. కస్టమర్ తప్పనిసరిగా స్టాంప్ డ్యూటీని చెల్లించాలని గమనించాలి.

పీఎన్బీ లాకర్ పరిమాణాలు ఛార్జీల వివరాలు..

పీఎన్బీ తన వినియోగదారులకు వివిధ పరిమాణాలలో లాకర్లను అందిస్తుంది. ఈ లాకర్‌లన్నీ వాటి పరిమాణాల ఆధారంగా ఐదు వర్గాలుగా వర్గీకరించారు. ప్రతి ఎంపికకు రుసుములు మారుతూ ఉంటాయి.గ్రామీణ ప్రాంతాల్లో చిన్న లాకర్ల ధర రూ.1,250, పట్టణ ప్రాంతాల్లో లాకర్ ధర రూ.2,000గా ఉంటుంది.మీడియం సైజ్ లాకర్లకు, గ్రామీణ ప్రాంతాల్లో ఒక తాళం ఛార్జీ రూ.2,500. పట్టణ ప్రాంతాల్లో రూ.3,500 వసూలు చేస్తున్నారు. పెద్ద లాకర్ ఖాతాదారులకు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు రూ.3,000 చెల్లిస్తారు. పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు రూ.5,500 వసూలు చేస్తారు.

చాలా పెద్ద లాకర్ల కోసం, గ్రామీణ వినియోగదారులు రూ. 6,000 చెల్లిస్తారు. పట్టణ ప్రాంతాల్లో అతి పెద్ద లాకర్ల ధర రూ.8,000 అవుతుంది.

అదనపు లాకర్‌ను పరిశీలిస్తే, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన కస్టమర్‌లు రూ. 10,000 చెల్లించాల్సి ఉంటుంది.

## పాన్ కార్డు పనిచేయడం లేదా.. ఈ లావాదేవీలన్నీ నిలిచిపోతాయి.. అలర్ట్ అవ్వండి..



ప్రస్తుతం ఆధార్ కార్డుతో అనుసంధానం కాని పాన్ నంబర్లు నిలిచిపోయాయి. వాటితో ఇక ఎటువంటి ఆర్థిక లావాదేవీలు వినియోగదారులు చేయలేరు. ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్, బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడం, ఏదైనా ప్రాపర్టీని కొనుగోలు చేయడం వంటివి చేయలేరు. ఇప్పటి వరకూ ఆధార్, పాన్ అనుసంధానికి గడువు పెంచే ప్రకటనేది ప్రభుత్వం నుంచి రాలేదు.ఆధార్ తో పాన్ కార్డు లింక్ చేయడానికి సమయం ముగిసిపోయింది. ఇప్పటికే పలు దఫాలుగా గడువు పొడిగిస్తూ వచ్చిన ప్రభుత్వం 2023 జూన్ 30న ఆఖరు తేదీగా ప్రకటించి.. అప్పటికీ లింక్ చేయని పాన్ నంబర్లను డీ యాక్టివేట్ చేసింది. ప్రస్తుతం ఆధార్ కార్డుతో అనుసంధానం కాని పాన్ నంబర్లు నిలిచిపోయాయి. వాటితో ఇక ఎటువంటి ఆర్థిక లావాదేవీలు వినియోగదారులు చేయలేరు. ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్, బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడం, ఏదైనా ప్రాపర్టీని కొనుగోలు చేయడం వంటివి చేయలేరు. ఇప్పటి వరకూ ఆధార్, పాన్ అనుసంధానానికి గడువు పెంచే ప్రకటనేది ప్రభుత్వం నుంచి రాలేదు. అయితే ఇప్పటి కీ మీరు ఆధార్ , పాన్ అనుసంధానం రూ. 1000 అపరాధ రుసుం చెల్లించి చేసుకోనే అవకాశం అయితే ఉంది.సాధారణంగా పాన్ కార్డులో వ్యక్తుల పేరు, డేట్ ఆఫ్ బర్త్, ఫోటోగ్రాఫ్, పాన్ నంబర్ ఉంటాయి. ఈ కార్డును చాలా భద్రంగా ఉంచుకోవాల్సి ఉంటుంది.దీనిని సెన్సిటివ్ డాక్యుమెంట్ గా దీనిని గుర్తించాల్సి ఉంటుంది. ఇది అసాంఘిక శక్తుల చేతిలో పడితే ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అటువంటి పాన్ పని చేయకుండా పోతే ఇబ్బందులు తప్పవు. ఒకవేళ పాన్ కార్డు పనిచేయకపోతే జరిగే ఇబ్బదుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

మీరు పని చేయని పాన్ ని ఉపయోగించి ఇన్ కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయలేరు. పెండింగ్‌లో ఉన్న రిటర్న్‌లు ప్రాసెస్ అవ్వవు. పని చేయని పాన్లకు పెండింగ్‌లో ఉన్న రీఫండ్‌లు జారీ కావు.

లోపభూయిష్ట రిటర్న్‌ల విషయంలో పెండింగ్‌లో ఉన్న ప్రొసీడింగ్‌లు అన్ని ఎక్కడివి అక్కడే నిలిచిపోతాయి.టైమ్ డిపాజిట్లు, బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాల వంటి కొన్ని రకాల మినహా మీరు సాధారణ బ్యాంక్ ఖాతాను తెరవలేరు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేయలేరు. రూ.50000 కంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేయడం, లేదా విత్ డ్రా చేయడం చేయలేరు.

ఇన్‌యాక్టివ్ పాన్‌తో డీమ్యాట్ ఖాతాను తెరవడం సాధ్యం కాదు. అలాగే, మీరు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటే యాక్టివ్ పాన్ లేకుండా చేయడం సాధ్యం కాదు.

అలాగే, కంపెనీలు లేదా సంస్థలు జారీ చేసే డిబెంచర్లు లేదా బాండ్లను పొందాలంటే రూ. 50,000 కంటే తక్కువ చెల్లింపులు అవసరం. రూ. లక్ష కంటే ఎక్కువ మొత్తానికి సెక్యూరిటీల (షేర్లు కాకుండా) అమ్మకం లేదా కొనుగోలు కోసం ఒప్పందంలో పాల్గొనలేరు. రూ. లక్ష కంటే ఎక్కువ మొత్తంలో అన్‌లిస్టెడ్ కంపెనీ షేర్ల అమ్మకం లేదా కొనుగోలులో పాల్గొనడం కుదరదు.

# క్రీడలు

## ఐసీసీ ఆతిథ్యంతో కుదేలైన 3 దేశాలు.. అది అందని ద్రాక్షే.. లిస్ట్‌లో పాకిస్తాన్



2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోవడంతో ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఐసీసీ టోర్నమెంట్లను ఆతిథ్యం ఇచ్చి ఒక్క విజయం సాధించని దేశాల జాబితాలో కెన్యా, స్కాట్లాండ్లలో పాకిస్తాన్ జట్టు కూడా చేరింది. ఈ ఆర్టికల్ ఈ మూడు దేశాల పేలవమైన ప్రదర్శనను విశ్లేషిస్తుంది.

ప్రస్తుతం, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరుగుతోంది. దీనిని పాకిస్తాన్ నిర్వహిస్తోంది. అయితే, ఈ టోర్నమెంట్ పాకిస్తాన్‌కు ఒక పీడకల లాంటిది. దీనికి ప్రధాన కారణం టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఒక్క విజయం కూడా సాధించకపోవడమే.9 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను నిర్వహించే అవకాశం పాకిస్థాన్‌కు లభించింది. కానీ, ఈ ఈవెంట్‌లో పాక్ జట్టు ఒక్క విజయం కూడా సాధించలేకపోయింది. దీనితో, పాకిస్తాన్ అవాంఛిత రికార్డుల జాబితాలో భాగమైంది. నిజానికి, ఐసీసీ వన్డే టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నప్పుడు ఒక్క విజయం కూడా సాధించని మూడవ దేశంగా పాకిస్తాన్ నిలిచింది.ఐసీసీ వన్డే టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నప్పుడు ఒక్క విజయాన్ని కూడా సాధించని 3 దేశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

3. పాకిస్తాన్, ఛాంపియన్స్ ట్రోఫీ 2025: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య హక్కులను పొందడానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చాలా కష్టపడాల్సి వచ్చింది. 29 సంవత్సరాల తర్వాత పాకిస్తాన్‌కు ఐసీసీ ఈవెంట్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం లభించడంతో పాకిస్తాన్ అభిమానులు దీనితో చాలా సంతోషంగా ఉన్నారు. కానీ ఆ జట్టు తన పేలవమైన ప్రదర్శనతో అభిమానుల ఉత్సాహాన్ని పూర్తిగా దెబ్బతీసింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు ఒక్క విజయం కూడా సాధించలేదు. రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన మొదటి జట్టుగా పాకిస్తాన్ జట్టు నిలిచింది. ఇంతలో, పాకిస్తాన్ జట్టు తన గ్రూప్‌లో చివరి స్థానంలో నిలిచింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా భారత్.. 2013 సీన్ రిపీట్ చేసిన పాకిస్తాన్..



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. పాకిస్తాన్ జట్టు రెండు మ్యాచ్‌లు ఓడి టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. 2013 తరువాత మళ్ళీ పాకిస్తాన్ చివరి స్థానంలో నిలిచింది. భారత్, న్యూజిలాండ్ తో మంచి ప్రదర్శన చేయాలి. పాకిస్తాన్ ఓటములతో భారత జట్టుకు టైటిల్ గెలుచుకునే అవకాశం పెరిగింది.: ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఇప్పటివరకు టీం ఇండియా ప్రదర్శన చాలా బాగుంది. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను ఓడించి సెమీ–ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు, ఈ టోర్నమెంట్ ఆతిథ్య పాకిస్తాన్‌కు ఏమాత్రం మంచిది కాదు. ఆ జట్టు వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. దీంతో పాక్ జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది.

%జతీఅఎనెవ్ చీవఊం ×అఎఱు జష్ఘ్రుఎజూఱశీఅం ఎతీశీజూష్ట్రఎ నావఎఱటఱఖ్రీం%: ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. భారత జట్టు సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఇప్పటివరకు టీం ఇండియా ప్రదర్శన చాలా బాగుంది. భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను ఓడించి సెమీ–ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు, ఈ టోర్నమెంట్ ఆతిథ్య పాకిస్తాన్‌కు ఏమాత్రం మంచిది కాదు. ఆ జట్టు వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైంది. దీంతో పాక్ జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. పాకిస్తాన్ మొదట న్యూజిలాండ్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. ఈ ఓటమి పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బ. ఆ తరువాత, పాకిస్తాన్ కూడా భారత జట్టు నుంచి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. పాకిస్తాన్‌కు ఇది డూ ఆర్ డై మ్యాచ్ అయినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఓడిపోయింది. ఆ తర్వాత, పాకిస్తాన్ కనీసం బంగ్లాదేశ్‌పై అయినా గెలుస్తుందని ఆశించింది. కానీ, ఇక్కడ కూడా పాక్ జట్టు ఆశలు అడియాసలయ్యాయి.

పాకిస్తాన్ మొదట న్యూజిలాండ్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. ఈ ఓటమి పాకిస్తాన్‌కు పెద్ద దెబ్బ. ఆ తరువాత, పాకిస్తాన్ కూడా భారత జట్టు నుంచి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. పాకిస్తాన్‌కు ఇది డూ ఆర్ డై మ్యాచ్ అయినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఓడిపోయింది. ఆ తర్వాత, పాకిస్తాన్ కనీసం బంగ్లాదేశ్‌పై అయినా గెలుస్తుందని ఆశించింది. కానీ, ఇక్కడ కూడా పాక్ జట్టు ఆశలు అడియాసలయ్యాయి.


వర్షం కారణంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ లభించింది. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ ఆధారంగా, బంగ్లాదేశ్ మూడవ స్థానంలో నిలిచింది. పాకిస్తాన్ వారి గ్రూప్‌లో చివరి స్థానంలో నిలిచింది. ఈ విధంగా, టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ప్రయాణం ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే, చివరి స్థానంలో కొనసాగకుండా ముగిసింది.

వర్షం కారణంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు కావడంతో ఇరు జట్లకు చెరొక పాయింట్ లభించింది. అయితే, మెరుగైన నెట్ రన్ రేట్ ఆధారంగా, బంగ్లాదేశ్ మూడవ స్థానంలో నిలిచింది.

# మహేంద్రజాలం చూడాల్సిందే!







తూర్పుకనుమల్లో అందాలు నెలకొన్న కొండలు మహేంద్రగిరులు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పర్వత శ్రేణులపై ప్రకృతి ఎప్పుడూ పరవశిస్తూ ఉంటుంది. చెట్లు, చేమలతో పచ్చలపేరులా మెరిసిపోతున్న మహేంద్రగిరుల్లో.. అక్కడక్కడా వజ్రాలు పొదిగినట్టుగా అపురూప ఆలయాలు దర్శనమిస్తాయి. ముత్యాలు కుమ్మరించినట్టుగా నీటి చెలమలు కనిపిస్తాయి. ఈ గిరులకు ఏడాదంతా పర్యాటకుల తాకిడి ఉంటుంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా వేల మంది భక్తులు తరలి వస్తారు. ఇక్కడి పాండవుల ఆలయాలను సందర్శిస్తారు. ఆ చుట్టుపక్కల వాళ్లు ప్రతిష్ఠించిన మహాలింగాలను భక్తితో పూజిస్తారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం సింగుపురం సమీపంలో ఉంటాయి మహేంద్రగిరులు. సముద్ర మట్టానికి ఐదువేల అడుగుల ఎత్తులో ఉన్నాయివి. అరుదైన వృక్షసంపద వీటి సొంతం. వనవాసకాలంలో పాండవులు మహేంద్రగిరులపై కొంతకాలం గడిపారని చెబుతారు. ఆ సమయంలో ఒక్కొక్కరూ ఒక్కో మందిరాన్ని నిర్మించుకొన్నారని స్థానిక కథనం. అందుకు తగ్గట్టుగా ఇప్పుడు అక్కడ పాండవుల పేరిట ఆలయాలు కనిపిస్తాయి. ధర్మరాజు, కుంతీదేవి ఆలయాలు ఒక ప్రదేశంలో ఉండగా.. భీమసేనుడి ఆలయం ఎత్తయిన శిఖరంపై కనిపిస్తుంది. అక్కడికి కొంత దూరంలో అర్జునుడు, నకుల, సహదేవుల ఆలయాలు ఉన్నాయి. వీటి పరిసర ప్రాంతాల్లో పాండవులు ప్రతిష్ఠించారని భావించే లింగాలు కనిపిస్తాయి. కాలప్రవాహంలో ఆలయాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా.. వాటి ప్రాశస్త్యం మాత్రం తగ్గలేదు. ఏటా శివరాత్రి సందర్భంగా మహేంద్రగిరులపై జరిగే ఉత్సవాలకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తుంటారు. పిల్లలు, పెద్దలు వ్యయప్రయాసలకోర్చి సాహసయాత్రకు పూనుకుంటారు. శివరాత్రికి ఒకరోజు ముందుగానే భక్తులంతా గిరులపైకి చేరుకుంటారు. పూజాసామగ్రి, మంచినీళ్లు, ఆహారం, పళ్లు అన్నీ వెంట తెచ్చుకుంటారు. శివరాత్రి ఉపవాస దీక్షలో ఉంటారు. భజనలతో రాత్రంతా జాగరణ చేస్తారు. మర్నాడు భోజనాలు చేసుకొని తిరుగు ప్రయాణం అవుతారు. శివరాత్రి సందర్భంగా జనంతో కిటకిటలాడే మహేంద్రగిరులు ఆ తర్వాత బోసిపోతాయి. సాహస యాత్రికులు మాత్రం తరచూ ఇక్కడికి వస్తుంటారు. ఇలా వెళ్లాలి.. మహేంద్రగిరుల యాత్రకు సాహసంతో పాటు ఓపిక కూడా ఉండాలి. ముందుగా శ్రీకాకుళం, ఇచ్ఛాపురం నుంచి బస్సుల్లో మందస మండలం సింగుపురం చేరుకోవాలి.


మహేంద్రగిరులకు సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ పలాస. ఇక్కడి నుంచి మందస మీదుగా సింగుపురం చేరుకోవచ్చు. బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. సింగుపురం నుంచి వాహనాల్లో.. చొంపాపురం మీదుగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామమైన రాజబసకు వెళ్లాలి. ఆపై కాలినడక మొదలవుతుంది. దాదాపు 28 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది.



# మమ్మీలను చూసొచ్చాం..!








**గీజా పిరమిడ్‌లో...**

గ్రేట్ పిరమిడ్‌కు రెండు ద్వారాలు ఉన్నాయి. ఒకటి ఫారో చక్రవర్తి కోసమైతే, రెండోది ప్రజలకోసమట. సందర్శకులను ఒక ద్వారం నుంచే అనుమతిస్తున్నారు. లోపలకు వెళ్లి కింగ్స్ ఛాంబర్‌ను చూశాం. దీంట్లోనే కూఫూ తనకోసం నిర్మించుకున్న సమాధి ఉంది. ప్రస్తుతం నాలుగు పిరమిడ్లను మాత్రమే సందర్శకులకు అనుమతిస్తున్నారు. ఒక్కో పిరమిడ్ వెనక మూడు చిన్న పిరమిడ్లను రాణులకోసం నిర్మించారు. అవి చూశాక దగ్గర్లోనే ఉన్న వ్యాలీ ఆఫ్ నైలులోని స్ఫింక్స్ చూడ్డానికి వెళ్లాం. మనిషి మొహం, సింహం శరీరం గల పౌరాణిక రూపమే స్ఫింక్స్. ఒక సున్నపురాతి కొండనే ఆ విధంగా మలిచారట. ఆ ముఖం ఫారో కాఫ్రాది అని చెబుతారు. దీన్ని క్రీ.పూ. 2613-2494లో నిర్మించినట్లు తెలుస్తోంది. తరవాత మజిలీ ఈజిప్టు మ్యూజియం... అందులో 1,20,000కి పైగా పురాతన వస్తువులూ 12 మమ్మీలూ ఉన్నాయి. దీన్ని 1902లో నిర్మించారట. 2011లో ఈజిప్టులో జరిగిన తిరుగుబాటులో కొన్ని విగ్రహాలనూ రెండు మమ్మీలనూ ఆందోళనకారులు ధ్వంసం చేశారట. ఇందులో ప్రధానంగా చూడదగ్గది టూటన్‌కామెన్ మమ్మీని ఉంచిన బంగారు శవపేటిక. ఇది ప్రపంచంలోకెల్లా ఖరీదైన శవపేటికగా పేరొందింది. అప్పట్లో ఆయన ముఖానికి 14 కిలోల బంగారు తొడుగు తొడిగారు. ఆయనకోసం చేయించిన బంగారు మంచం, కుర్చీ, నగలు కూడా అక్కడ ఉన్నాయి. తరవాతిరోజు కైరోలోని ఒక మార్కెట్‌ని సందర్శించాం. ఈజిప్షియన్లలో అత్యధికులు ముస్లింలే. ముఖ్య భాష అరబ్బీ. కైరోలో చాలావరకూ ఇండ్లకు ప్లాస్టరింగ్ చేయడం తక్కువ. అక్కడ వర్షపాతం చాలా తక్కువ. దాంతో ముందు మాత్రమే చేస్తారట.

**ఆస్వాన్ నగరంలో...**


మర్నాడు ఆస్వాన్ సిటీకి బయలుదేరాం. ఆస్వాన్‌లో ఆనకట్టను 'హై డ్యామ్' అని పిలుస్తారు. ఈ నిర్మాణంవల్ల లోతట్టు ప్రాంతం ముంపునకు గురైంది. అందులో ఆస్వాన్ ఆలయం, ఫిలై ఆలయం, ఆబుసింబల్ ముఖ్యమైనవి. అయితే యునెస్కో సహకారంతో వాటిని ఎత్తైన ప్రదేశాలకు తరలించారు. ఈ చుట్టుపక్కల న్యూబియన్ అనే పురాతన తెగ ఉన్న గ్రామం కూడా ముంపునకు గురయింది. వారి భాష న్యూబియన్. దీనికి లిపి లేదు. వారికి తప్ప ఎంత ప్రయత్నించినా వేరే ఎవరూ ఆ భాష నేర్చుకోలేరని తెలిపాడు గైడ్. వాళ్లను అత్యంత ప్రాచీన ఈజిప్షియన్లుగా చెప్పవచ్చు. మరబోటులో వెళ్లి ఫిలై ఆలయాన్ని సందర్శించాం. ఇందులోని దేవత పేరు ఐసిస్. ప్రాచీన ఈజిప్షియన్లు నిర్మించిన చిట్టచివరి ఆలయం ఇదేనట. దీన్ని వాళ్లు దేవతలుగా ఆరాధించే ఓజిరిస్, ఐసిస్‌లు పుట్టిన ప్రదేశంగా విశ్వసిస్తారు. కాలక్రమంలో క్రిస్టియన్లు దీన్ని చర్చిగానూ ఉపయోగించారు. పురాతన ఈజిప్షియన్లు తాము ఆరాధించే దేవతలని మానవరూపంలో కాకుండా జంతురూపంలోనే ఎక్కువగా పూజించేవారు. అందుకే ఆలయగోడలమీద ఎద్దు, గద్ద, నక్క, మొసలి రూపంలో మలిచిన విగ్రహాలన్నీ ఆ కోవకే చెందుతాయి. నైలునదిలో ఆస్వాన్ నుంచి లక్సర్‌కు పడవలో బయలుదేరాం. దారిలో పిరమిడ్లకోసం తవ్విన గ్రానైట్ క్వారీనీ, అసంపూర్తిగా వదిలేసిన ఓబిలిస్క్‌నీ చూశాం. ప్రాచీన ఈజిప్షియన్లు ఒంటిరాయి స్తంభాలను నిర్మించి వాటిమీద రాజుల గురించి చెక్కించేవారు. నైలునది దక్షిణం నుంచి ఉత్తరానికి 6,853 కిలోమీటర్లు ప్రవహించి, రెండు పాయలుగా చీలి మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. ఈజిప్టు మొత్తం నైలునది మీదే ఆధారపడి ఉందంటే అతిశయోక్తి కాదు. అందుకే అక్కడివాళ్లంతా 'నో నైల్, నో ఈజిప్ట్' అంటుంటారు. ఎక్కడో చిన్న చిన్న పాయలుగా మొదలైన నైలు నది ఈజిప్టుకే వరప్రదాయని అని చెప్పవచ్చు. పడవలో సాయంత్రం ఆరు గంటలకు కొమాంబు ఆలయానికి చేరుకున్నాం. ఈ ఆలయాన్ని మొసళ్ల దేవతకోసం నిర్మించారు. 22 మొసళ్లనూ గుడ్లనూ మమ్మీలుగా చేసి ప్రదర్శిస్తున్నారు. మర్నాడు ఉదయం నాలుగు గంటలకు ఆబుసింబల్ దర్శించడానికి బయలుదేరాం. 300 కి.మీ. దూరం సహారా ఎడారిలోనే ప్రయాణం. దారిలో ఒక్క ఊరు కూడా కనబడదు. గొప్ప ఫారో చక్రవర్తిగా పేరొందిన రామ్‌సీస్ ఖిఖి నిర్మించినదే ఆబుసింబల్ ఆలయం. ఆనకట్ట కారణంగా ముంపునకు గురవడంతో దీన్ని ఇక్కడకు తరలించారు. ఇది రెండు ఆలయాల సముదాయం. ఒకటి రామ్‌సీస్ కోసమైతే, రెండోది ఆయన భార్య నెఫెర్‌టారికోసం. ఇది ఒకటే రాతితో నిర్మించిన భారీ విగ్రహాల సముదాయం. ఆ అద్భుత శిల్పకళా సంపదను దర్శించి, తిరిగి ఓడ దగ్గరకు వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలయింది. అక్కడినుంచి ఓడలోనే ఎడ్ఫుకి చేరుకున్నాం. ఉదయం ఏడు గంటలకు గుర్రపుబగ్గీలో ఎడ్ఫు ఆలయానికి చేరుకున్నాం. గద్ద ముఖం, మనిషి శరీరంతో గల హోరస్ దేవతకు చెందిన ఆలయం ఇది. ఇక్కడి ఆలయాలన్నీ ముందు భాగం వెడల్పుగానూ ఎత్తుగానూ లోపలికి వెళ్లే కొద్దీ వెడల్పూ ఎత్తూ తగ్గుతూ ఉంటాయి. ఇక్కడ ఉన్న భారీ కుడ్యాలనూ స్తంభాలను చూస్తే ఔరా అనిపించక మానదు. గోడలమీద అప్పట్లోనే ఆపరేషన్లకు అవసరమైన వస్తు సామగ్రినీ కాన్పు సమయంలో తల్లిని కూర్చోబెట్టిన దృశ్యాలనూ చెక్కడం చూసి ఆశ్చర్యపోయాం. చివరి రోజు లక్సర్ పట్టణాన్ని సందర్శించాం. ఇది ఫారోల రాజధాని నగరం. ఇక్కడ ముఖ్యంగా చూడదగ్గవి నాలుగు. మార్చురీ టెంపుల్ ఆఫ్ హాట్సెప్సుట్, కార్నక్ టెంపుల్, వ్యాలీ ఆఫ్ కింగ్స్, లక్సర్ ఆలయాలు. హాట్సెప్సుట్ టెంపుల్ ఓ సూర్యదేవాలయం. ఈ ప్రదేశంలో దొరికిన శిథిలాలతో దీన్ని పునర్నిర్మించారు. ఇందులోని వర్ణచిత్రాలను చూసి ఆశ్చర్యపోవాల్సిందే. వేల సంవత్సరాలు గడిచినా ఎండకు ఎండినా రంగులు మాత్రం వెలసిపోలేదు. అక్కడి నుంచి వ్యాలీ ఆఫ్ కింగ్స్‌కు బయలుదేరాం.

**సమాధుల్లో మమ్మీలతో..!**

ఈజిప్టుని పాలించిన ఫారో చక్రవర్తులు మరణానంతర జీవితం ఉంటుందని విశ్వసించేవారు. అందుకోసమే భారీ యెత్తున పిరమిడ్లు నిర్మించుకున్నారు. క్రీ.పూ. 1069 నాటికి క్రమంగా వాటిమీద ఇష్టం తగ్గి, సమాధులు నిర్మించుకోవడం ప్రారంభించారు. పిరమిడ్‌లలో ఉంచిన మమ్మీలనూ సంపదలనూ దుండగులు కొల్లగొడుతుండటం కూడా ఒక కారణం కావచ్చు. దాంతో తమ సమాధులను భద్రంగా ఉండేందుకు ఈ వ్యాలీ ఆఫ్ కింగ్స్‌ను ఎన్నుకున్నారు. ఈ భూభాగమే సహజసిద్ధంగా ఏర్పడిన పిరమిడ్ ఆకారంలో ఉంటుంది. దాంతో తరవాతి కాలానికి చెందిన ఫారోలు తాము జీవించి ఉండగానే తమ అభిరుచికి అనుగుణంగా తమ సమాధులని ఇక్కడ తీర్చిదిద్దుకున్నారు. అలాంటివాటిల్లో టూటన్‌కామెన్ సమాధి ఒకటి. కైరో మ్యూజియంలోని మమ్మీలన్నీ ఇక్కడ బయటపడినవే. ప్రస్తుతం ఈ వ్యాలీలో కేవలం మూడింటిలోకే ప్రవేశం ఉంది. భూమిలోపలి పొరల్లో గుహలుగా తొలిచి మరీ వీటిని నిర్మించారు. అద్భుత కుడ్యచిత్రాలతో కూడిన టూటన్‌కామెన్ సమాధిలో అతని మమ్మీని సందర్శించాం. ఆ సమాధిలో అనేక వస్తువులతోబాటు బంగారు తొడుగూ టూటన్‌కామెన్ మమ్మీ బయటపడ్డాయట. మమ్మీనీ, చెక్క శవపేటికనీ ఇక్కడ సందర్శనకు ఉంచి మిగిలిన సంపదను కైరో మ్యూజియంకు తరలించారు. చివరగా లక్సర్ ఆలయానికి వెళ్లాం. ఇది 66 ఎకరాల్లో నిర్మించిన 132 భారీ స్తంభాల సముదాయం. ఇక్కడ రహదారికి ఇరువైపులా మానవశరీరం పొట్టేలు ముఖం కలిగిన విగ్రహాలున్నాయి. పిరమిడ్లతోబాటు ఈజిప్షియన్ల కళాసంపదనీ చూశామన్న తృప్తితో వెనుదిరిగాం.

# వానల్లో వెళ్తున్నారా..

**వానాకాలం విహారం మనసుకు ఆహ్లాదాన్నిస్తుంది. ప్రయాణంలో కొన్ని చికాకులు ఉన్నా.. చల్లటి వాతావరణం, పచ్చదనంతో పులకించే పుడమి, జలకళ సంతరించుకున్న నదీనదాలు ఇవన్నీ మాన్‌సూన్ పర్యాటకానికి కిక్ ఇచ్చేవే. వానకాలం ప్రయాణాల్లో ఈ జాగ్రత్తలు పాటిస్తే సాధారణ సమస్యల నుంచి సులభంగా బయటపడొచ్చు.**



వర్షాకాలం దోమల బెడద నుంచి తప్పించుకోవాలంటే రెప్పలెంట్ దగ్గరుంచుకోవాలి. రెప్పలెంట్ బాండ్స్ కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ నీళ్లు తాగడం మంచిది కాదు. మినరల్ వాటర్ తాగండి. అవకాశం ఉంటే నీటిని కాచి వడగట్టండి. రెయిన్ కోట్, గొడుగు వెంట తీసుకెళ్లండి. వర్షాకాలం విహారంలో ఎక్కువగా ఆకర్షించేవి చిరుతిళ్లు. చిరుజల్లుల వేళ.. వేడివేడిగా ఏది కనిపించినా తినకుండా ఉండలేం. శుభ్రత పాటించని ఫుడ్‌కోర్టుల జోలికి వెళ్లకపోవడం ఉత్తమం. దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చిరుతిళ్లు తింటే.. ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. వాతావరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. వర్షపాతం వివరాలు, పర్యటించదలచిన ప్రాంతంలో పరిస్థితులు వీటి గురించి అంతర్జాలంలో సమాచారం సేకరించి అందుకు తగ్గట్టుగా ప్రయాణ ప్రణాళిక మార్చుకోవాలి.



# ఐస్‌కేఫ్.. కెవ్వుకేక!

ప్రకృతిలో చాలా అందాలున్నాయి. అద్భుతాలున్నాయి. కొన్నింటిని మనిషి సృష్టిస్తే కొన్నింటిని మాత్రం ప్రకృతి ఇచ్చింది. అలా ప్రకృతి ఇచ్చినవి ఎప్పటికీ అద్భుతంగానే ఉంటాయి. భారతదేశంలో ఉన్న ఏకైక ఐస్‌కేఫ్ ఇది. అయితే ప్రకృతిసిద్ధంగా లడఖ్‌లో ఉద్భవించింది. సముద్రమట్టానికి 14వేల అడుగుల ఎత్తులో ఉన్నది. మనాలి -లే హైవే ఈ కేఫ్ కనిపిస్తుంది. దీన్ని మానవులు సృష్టించలేదు. సహజ ప్రకృతి ప్రక్రియ ద్వారా వెలువడింది. ఈ ఐస్‌కేఫ్ బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ అధికారులు వెలుగులోకి తీసుకొచ్చారు. ఇది లే నుంచి 75 కిలోమీటర్ల దూరం ఉన్నది. లడఖ్‌కు వచ్చే సందర్శకులను ఆకర్షించేందుకు ఈ ఐస్‌కేఫ్‌ను ప్రారంభించారు. గుహ మాదిరిగా ఉన్న దీనిలో హాట్‌డ్రింక్స్, నూడుల్స్‌వంటి ఆహార పదార్థాలను వడ్డిస్తున్నారు.



# కొత్త ప్రదేశానికి వెళ్తే ఎక్కడ తినాలో?

ఓ పట్టాన అర్థం కాదు. మంచి హోటల్ ఎక్కడుందో తెలియదు. ఇలాంటి సమయాల్లో చాలామంది ఆన్‌లైన్ రివ్యూలపై ఆధారపడుతుంటారు. ఈ రేటింగ్స్ ఎక్కువగా పర్యాటకులే ఇస్తుంటారు. సదరు రెస్టారెంట్‌కు వెళ్లినప్పుడు వాళ్లకు ఎదురైన అనుభవాన్ని బట్టి రివ్యూలు రాసేస్తుంటారు. అందుకే వాటిని గుడ్డిగా నమ్మేయొద్దు. ఒక ప్రాంతంలో ఉన్న రెస్టారెంట్లు, ఆహార విషయాలు స్థానికులకు తెలిసినంతగా.. చుట్టపు చూపుగా వచ్చిన పర్యాటకులకు అంతగా తెలియకపోవచ్చు. అందుకే ఆన్‌లైన్ రివ్యూలు కాకుండా.. స్థానికుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఎక్కడ తినాలో నిర్ణయించుకోవాలి. స్థానిక రుచుల గురించి ఆరా తీయాలి.. ఆరగించాలి. మరో విషయం ప్రయాణాల్లో చాలామంది స్ట్రీట్ ఫుడ్ జోలికి వెళ్లరు. అన్ని సమయాల్లోనూ ఇది సరికాదు. బడ్జెట్‌లో వేడివేడి రుచులు కావాలన్నా.. ఆ ప్రాంతానికే ప్రత్యేకమైన రుచులు ఆస్వాదించాలన్నా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్‌కు వెళ్లాలి. అక్కడ రుచికరమైన ఆహారం దొరుకుతుందో లేదో తెలుసుకోవడం కూడా సులభమే! సాధారణంగా స్ట్రీట్‌ఫుడ్ సెంటర్స్‌కు స్థానికులే ఎక్కువగా వెళ్తుంటారు. ఎక్కడ రద్దీగా ఉంటుందో.. అక్కడికి వెళ్లి ఓ పట్టు పట్టేయడమే. రుచి బాగుంటేనే కదా రద్దీ ఎక్కువగా ఉండేది!